జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 4 డిసెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 281 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అమరావతి అభివృద్ధికి
# మరో అడుగు



**ఈనెల 5 తర్వాత రెండో విడత భూ సమీకరణ**

**రెండో విడత భూ సమీకరణపై ఎమ్మెల్యేలు, అధికారులతో సమీక్షా సమావేశం**

**రెండోవిడత భూసేకరణ కోసం గ్రామాల్లో ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు**

**గుంటూరు**

అమరావతి అభివృద్ధి పనులు వేగవంతంగా జరగుతున్నాయని ఏపీ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. భూముల విలువ పెరగాలంటే పరిశ్రమలు, విమానాశ్రయం వంటివి రావాలని.. అందుకే రెండో విడత భూసమీకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని గుర్తుచేశారు. అమరావతిలో రెండో విడత భూ సమీకరణపై గుంటూరు కలెక్టరేట్‌లో మంత్రి నారాయణ ఇవాళ(బుధవారం) అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, గుంటూరు కలెక్టర్ తమీమ్ అన్సారియా, పల్నాడు కలెక్టర్ - మిగతా3లో





## కొత్త ఫోన్‌లలో 'సంచార్ సాథీ'
# తప్పనిసరేం కాదు

- కేంద్ర టెలికామ్ విభాగం ప్రకటన
- సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం కొత్తగా వచ్చే మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు
- సంచార్ సాథీ యాప్ యూజర్లు వేగంగా పెరుగుతున్నారు
- తప్పనిసరి చేయడం వెనుక ఉద్దేశం కూడా ఇదేనని తెలిపింది
- యాప్ తప్పనిసరి అని ఆదేశాలు ఇవ్వడం ద్వారా దీని గురించి తెలియని వాళ్లకు అవగాహన కల్పించాలి భావించామని వెల్లడి

## జగన్ హయాంలో
# భూ రికార్డులు తారుమారు

- సీఎం చంద్రబాబు ఫైర్
- వ్యవసాయ రంగం బలోపేతానికి పంచసూత్రాలు..
- గత పాలనను సరిదిద్దుతాం: సీఎం చంద్రబాబు
- 'రైతన్నా.. మీ కోసం' సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం
- అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించిన సీఎం
- సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రోడ్లపై గుంతలు ఉండవని వెల్లడి
- ఏపీ వ్యవసాయ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న చంద్రబాబు



**తూర్పుగోదావరి**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్థం అయ్యిందని విమర్శలు చేశారు. ఇవాళ (బుధవారం) తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజక వర్గంలోని నల్లజర్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ప్రసంగించారు సీఎం చంద్రబాబు. వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని - మిగతా3లో




## ఏపీలో ఎన్నికల హడావుడి..
# షెడ్యూల్ విడుదల

**ఈ నెల 29వ తేదీతో ప్రస్తుత అప్సా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ప్యానెల్ పదవీ కాలం ముగియనుంది.**

**ఈ క్రమంలో ఎన్నికలను ఈ నెల(డిసెంబరు) 23వ తేదీన నిర్వహించాలని అప్సా కార్యవర్గం నిర్ణయం**

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈ నెల 23వ తేదీన జరగనున్నాయి. ఏపీ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం ఎన్నికల నిర్వహణపై అప్సా అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి అధ్యక్షతన కార్యవర్గం బుధవారం సమావేశమైంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 29వ తేదీతో ప్రస్తుత అప్సా అధ్యక్షుడు - మిగతా3లో



## వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

- అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టిన జైశంకర్
- ఆంక్షలు విధిస్తే ఆ దేశ సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశముందని వ్యాఖ్య
- నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరుదేశాలకు ప్రయోజనమన్న జైశంకర్

## కోటి రూపాయల నంబర్ ప్లేట్ కథ కంచికి

- డబ్బు కట్టలేదని బిడ్డర్ ఆస్తులపై విచారణ
- హర్యానాలో రూ.1.17 కోట్లకు నంబర్ ప్లేట్ గెలుచుకున్న వ్యక్తి
- గడువులోగా డబ్బు చెల్లించడంలో విఫలం
- బిడ్డర్ సుధీర్ కుమార్ ఆస్తులపై విచారణకు ప్రభుత్వం ఆదేశం
- సాంకేతిక సమస్యలు, కుటుంబ సభ్యుల అభ్యంతరమే కారణమంటున్న బిడ్డర్
- నంబర్ ప్లేట్‌కు మళ్లీ వేలం నిర్వహించనున్న అధికారులు




## అభివృద్ధిలో జనసేన శ్రేణులు
# భాగం కావాలి

**జన సైనికులకు కీలక సూచనలు చేసిన పవన్ కల్యాణ్**


**గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు కమిటీల ఏర్పాటు**

**ప్రతి కమిటీలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యత ఉండాలన్న పవన్**

**అంతర్గత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఉండాలని సూచన**



జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పార్టీ నిర్మాణంపైనా, భవిష్యత్ కార్యాచరణపైనా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు స్థానిక అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం గ్రామ స్థాయి నుంచి పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పవన్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించాలని, వారు స్థానిక అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని చెప్పారు. ఇదే తరహాలో మండల, అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

- ఐదుగురు మావోయిస్టులు మృతి
- బస్తర్ డివిజన్ లోని అటవీ ప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్
- మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య కాల్పులు చోటు

# ఏపీలో బుల్లెట్ రైళ్లు..

# కర్నూలులో శంకుస్థాపన అడుగులు

**కర్నూలు :** దేశవ్యాప్తంగా బుల్లెట్ రైళ్ల నెట్‌వర్క్‌ను విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. అందులో భాగంగా ఈ ఏడాది ఆగస్టులో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లకు ప్రాథమిక అనుమతులు మంజూరు చేసింది. హైదరాబాద్- బెంగళూరు కారిడార్‌కు సంబంధించి ఏపీలో ఉన్న 263 కిలోమీటర్ల మార్గంలో పలు చోట్ల మట్టి నమూనాలు సేకరించే పనులు ప్రారంభమైనట్లు సమాచారం. ఈ బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే గంటకు 320 కిలోమీటర్ల వేగంతో కర్నూలు నుంచి బెంగళూరుకు కేవలం గంట 20 నిమిషాల్లో చేరుకోవచ్చు.దేశంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టి మార్పులకు శ్రీకారం చుట్టింది. అంతేకాకుండా ప్రపంచంతో పోటీ పడేలా బుల్లెట్ రైళ్లు తీసుకొస్తోంది. ఇప్పటికే ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో బుల్లెట్ రైళ్ల నెట్‌వర్క్ మరింత విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్- బెంగళూరు కారిడార్లను ప్రకటించింది. ఈ రెండు బుల్లెట్ రైలు ప్రాజెక్టులకు దాదాపు రూ. 5.5 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఈ క్రమంలో హైదరాబాద్- బెంగళూరు బుల్లెట్ ట్రైన్ కారిడార్‌కు సంబంధించి ప్రాథమిక సర్వే పనులు ప్రారంభమయ్యాయి.హైదరాబాద్- బెంగళూరు బుల్లెట్ ట్రైన్ కారిడార్ మొత్తం పొడవు 605 కిలోమీటర్లు. ఇందులో 263 కిలోమీటర్ల మార్గం ఆంధ్రప్రదేశ్‌లో ఉంటుంది. ఉమ్మడి కర్నూలు జిల్లా మీదుగా ఈ మార్గం ఉంది. ఈ కారిడార్‌కు సంబంధించి ప్రాథమిక సర్వే పనులు ప్రారంభమయ్యాయి. బుల్లెట్ రైళ్లు పరుగెత్తడానికి అనువైన ట్రాక్ నిర్మాణం కోసం..



ఏపీలో పలు చోట్ల మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. ఈ సర్వే పూర్తయ్యాక తదుపరి ప్రక్రియ కొనసాగుతుంది. బుల్లెట్ రైలు గరిష్ఠ వేగం గంటకు 350 కిలోమీటర్లు. భద్రతా కారణాల రీత్యా 320 కిలోమీటర్ల వేగంతోనే నడుపుతారు. ఈ వేగం తట్టుకునేలా అనువైన ట్రాక్ నిర్మించాల్సి ఉంటుంది.నిర్దేశించిన వేగంతో బుల్లెట్ రైలు దూసుకెళ్లాలంటే.. ట్రాక్ పటిష్ఠంగా ఉండాలి. అందుకోసం సాయిల్ టెస్టింగ్ (మట్టి పరీక్షలు) చేస్తారు. ట్రాక్ నిర్మించే ప్రదేశంలో జియో టెక్నికల్, జియో ఫిజికల్ పరీక్షలు చేస్తారు. డ్రిల్లింగ్ చేసి మట్టి, బండరాళ్ల నమూనాలు సేకరిస్తారు. అనంతరం ఆ మట్టి ఏ రకానికి చెందింది, అందులో తేమ ఎంత మేర ఉంది, స్వెల్ ప్రెషర్ ఎంత ఉందని విశ్లేషిస్తారు. బుల్లెట్ రైలు ట్రాక్ నిర్మాణంలో మట్టి పరీక్షల వివరాలు కీలకం. ఏయే ప్రాంతాల్లో ఎలివేటెడ్ మార్గాలు, సొరంగాలు, నిర్మించాలో దీన్ని బట్టే నిర్ణయిస్తారు.ఈ బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే.. ఉమ్మడి కర్నూలు వాసులు బెంగళూరుకు మరింత వేగంగా వెళ్లొచ్చు. కర్నూలు-బెంగళూరు మధ్య దూరం 427 కిలోమీటర్లు ఉంది. ప్రస్తుతం వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లాలంటే.. 5.30 గంటల సమయం పడుతోంది. బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే కర్నూలు నుంచి బెంగళూరు కంటోన్మెంట్ స్టేషన్‌కు.. గంట 20 నిమిషాల్లో చేరుకోవచ్చు.

# మామిడికాయ స్థానంలో అరటిపండు...

**అనంతపురం :** ఏపీలో అరటి రైతుల సమస్యలపై అధికార, విపక్షాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు కొనసాగుతున్నాయి. ఏపీలో కిలో అరటి 50 పైసలు మాత్రమే పలుకుతోందంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ సోమవారం విమర్శలు గుప్పించారు. ఈ విషయంపై ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అయితే వైఎస్ జగన్ ట్వీట్ మీద ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం స్పందించింది. వైఎస్ జగన్ అబద్ధాలు చెప్తున్నారని ఆరోపించింది. డిసెంబర్ రెండో వారం నుంచి అరటి ధరలు పెరుగుతాయని.. రైతులు అపోహలను నమ్మవద్దని సూచించింది.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎప్పుడు ఏ విషయం చర్చనీయాంశమవుతుందో చెప్పడం.. చాలా కష్టం. చిన్న అవకాశం దొరికినా అధికార పార్టీని ఇరుకున పెట్టాలని విపక్షం.. విపక్షానికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా ఎదురు దాడి చేయాలని అధికార పక్షం.. ఎప్పటికప్పుడు కొత్త లెక్కలు, ఎత్తులకు పైఎత్తులు వేస్తూ.. రాజకీయ చదరంగాన్ని రసవత్తరంగా మారుస్తుంటాయి . అయితే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో అరటి కాయ లేదా అరటి పండు.. చాలా హాట్ టాపిక్‌గా మారింది. ఈ విషయం మీద విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. అధికార కూటమి వాగ్బాణాలు, విమర్శలు, ప్రతివిమర్శలు సంధించుకుంటున్నాయి.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల సొంత జిల్లాలో పర్యటించారు. పులివెందుల వెళ్లిన వైఎస్ జగన్ అక్కడ అరటి తోటలను పరిశీలించారు. అరటి ధర పతనం గురించి రైతులతో చర్చించారు. తమ హయాంలో అరటికి మంచి గిట్టుబాటు ధర ఉండేదన్న వైఎస్ జగన్.. కూటమి పాలనలో అరటికే కాదు.. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయిందని ఆరోపించారు. రాష్ట్రంలో డిమాండ్ లేకపోతే ఇతర రాష్ట్రాలకు రైళ్లల్లో రవాణా చేయించిన ఘనత తమ పార్టీ సొంతమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. కానీ ఇప్పటి సీఎం చంద్రబాబు అరటి రైతులను అసలు పట్టించుకోవడమే లేదని మండిపడ్డారు.ఇక సోమవారం రోజున అరటి రైతుల సమస్యపై ఓ ట్వీట్ చేశారు వైఎస్ జగన్..భారతదేశ ప్రజలరా.. ఒక్కసారి ఆంధ్రప్రదేశ్ వైపు చూడండి.. ఇక్కడ ఒక కిలో అరటిపండ్లు కేవలం 50 పైసలు మాత్రమే! ఆంధ్రప్రదేశ్‌లో అరటి రైతులు పడుతున్న కష్టాలు ఇవి. అగ్గిపెట్టెకన్నా, బిస్కెట్ కన్నా చవకగా ఇక్కడ అరటి పండ్లు దొరుకుతున్నాయి. అరటి మాత్రమే కాదు ఉల్లి నుంచి టమోటాల వరకూ.. ఇలా ఏ పంటకూ ఏపీలో గిట్టుబాటు



ధర లేదంటూ వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ట్వీట్ చేశారు. రైతులు కష్టాలలో ఉంటే ఉచిత పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీలు. పెట్టుబడి సాయం వంటివేవీ లేవని విమర్శించారు. తమ పాలనలో టన్ను అరటి రూ.25000 ఉండేదన్న జగన్.. ఇప్పుడా పరిస్థితి లేదంటూ విమర్శలు చేశారు.అయితే ఏపీలో కిలో అరటి పండ్లు కేవలం 50 పైసలు మాత్రమేనంటూ వైఎస్ జగన్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం స్పందించింది. కిలో అరటిపండ్లు కేవలం 50 పైసలకు మాత్రమే అంటూ వైఎస్ జగన్ చెప్పడం పూర్తిగా సత్యదూరమని ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం తెలిపింది. అక్టోబర్ నెలలో ఈ సీజన్ ప్రారంభం కాగానే అరటి టన్ను రూ.12 వేల నుంచి రూ.14 వేల వరకూ అమ్ముడైందని.. నవంబరు నెల మొదటి వారంలో ఏ గ్రేడు అరటి పండ్లు రూ.7 వేలు, బీ గ్రేడ్ రూ.4 వేలు, సీ గ్రేడ్ రూ.3వేలకు అమ్ముడైనట్లు తెలిపింది. నవంబర్ నెల నాలుగో వారంలో ఏ గ్రేడు అరటి పండ్లు టన్ను రూ.8 వేల నుంచి రూ.10 వేలకు పెరిగాయని.. బీ గ్రేడు రూ.6 వేల నుంచి రూ 8 వేలకు, సీ గ్రేడు రూ. 4 వేల నుంచి రూ.6 వేల వరకు అమ్ముడైనట్లు తెలిపింది.అనంతపురం, సత్యసాయి , కడప, నంద్యాల జిల్లాల్లో 34,000 హెక్టార్లలో అరటి పంట సాగవుతోందని తెలిపింది. కడప, అనంతపురం జిల్లాల నుంచి 700 మెట్రిక్ టన్నుల అరటిని ఉత్తర భారతదేశానికి తరలించి.. అక్కడ విక్రయించినట్లు తెలిపింది. గత వారం రోజులుగా అరటి మెట్రిక్ టన్నుకు రూ 2 వేల నుంచి రూ.4 వేలు పెరిగిందని.. అరటి రైతులకు రవాణా రాయితీ ఇవ్వాల్సిందిగా భారతీయ రైల్వేను కూడా కోరామని వెల్లడించింది. డిసెంబర్ రెండో వారం నుంచి అరటి ధర మరింత పెరిగే అవకాశం ఉందన్న ఏపీ ప్రభుత్వం.. రైతులను నిరాశకు గురిచేసేలా ప్రకటనలు చేయడం సరికాదని సూచించింది.

# కొడాలి నానిపై ఉపేక్ష ఎందుకు

**విజయవాడ :** వైసీపీ హయాంలో కొడాలి నాని వాయిస్ బలంగా వినిపించేది. అయితే అదేదో ఆయన నిర్వర్తించిన శాఖకు సంబంధించినది కాదు. ఈ రాష్ట్ర సమస్యలపై అంతకంటే కాదు. నందమూరి కుటుంబం పేరు చెప్పుకుంటూ నారా కుటుంబాన్ని టార్గెట్ చేయడం నానికి అలవాటైన విద్యగా మారిపోయింది. నాడు టిడిపి ప్రజా సమస్యలపై పోరాటం ప్రారంభిస్తే.. కొడాలి నాని మాత్రం నందమూరి కుటుంబానికి నారా కుటుంబం అన్యాయం చేసిందని.. ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని చెబుతూ చివరకు.. జూనియర్ ఎన్టీఆర్కు అన్యాయం చేశారని ముగించేవారు కొడాలి నాని. అటువంటి కొడాలి నాని పై సగటు టిడిపి అభిమాని ఆగ్రహంగా ఉండేవారు. కూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే కొడాలి నాని అరెస్టు ఉంటుందని భావించారు. కానీ అటువంటిదేమీ జరగలేదు. చంద్రబాబు కుటుంబమే టార్గెట్.. కొడాలి నాని నోటికి చంద్రబాబు కుటుంబమంతా బలి అయ్యేది. వాడు వీడు అంటూ చంద్రబాబు పై ప్రయోగించే భాష చెవులకు ఇబ్బందిగా ఉండేది. లోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వ్యక్తిత్వ హననానికి పాల్పడేవారు. హద్దులు దాటి మాట్లాడేవారు. సగటు టిడిపి అభిమాని అయితే కొడాలి నాని పై ప్రతీకార వాంఛతో రగిలిపోయేవారు. చంద్రబాబు అరెస్టు సమయంలో మానవత్వం మరిచి చేసిన వ్యాఖ్యలను విన్నవారి రక్తం మరిగిపోయేది. అంతలా ఆ కుటుంబాన్ని టార్గెట్ చేసిన కొడాలి నాని తప్పకుండా మూల్యం చెల్లించుకోవాలని సగటు టిడిపి అభిమాని బలంగా కోరుకునేవారు. జగన్ కళ్ళలో ఆనందం కోసం కొడాలి నాని ఆ వ్యాఖ్యలు చేసేవారు. అయితే ఆనందం మాట పక్కన ఉంచితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యానికి, ఫలితాలకు కూడా కొడాలి నాని వంటి వారు ప్రధాన కారణం. గుడివాడ కొడాలి నాని అడ్డా.. దమ్ముంటే రండిరా అంటూ జగన్ ప్రోత్సాహంతో రెచ్చిపోయేవారు కొడాలి నాని. విపరీతమైన విజయగర్వంతో, అహంకారపూరిత మాటలతో ఐదేళ్లపాటు టిడిపి శ్రేణులను చుక్కలు చూపించారు. పద్ధతి లేని మాటలతో, బూతు వ్యాఖ్యలతో జగన్మోహన్ రెడ్డిని ఆకట్టుకున్నారు. టిడిపి శ్రేణులకు వ్యతిరేకంగా మారిపోయారు. 18 నెలల కిందట అధికారంలోకి వచ్చిన టిడిపి శ్రేణులు నాని అరెస్టును కోరుకున్నాయి కానీ అది జరగలేదు. వంశీని అరెస్టు చేసి.. వల్లభనేని వంశీ మోహన్ కు మించి కొడాలి నాని మాట్లాడేవారు. అయితే వంశీ మోహన్ ను అరెస్టు చేసి ఉంచినప్పుడు ఆయనపై సానుభూతి లభించలేదు. ఎందుకంటే ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలు తెలుసుకున్నారు కూడా. అయితే ఇప్పటికీ కొడాలి నాని మాటలు విని.. చేతలు చూసిన టిడిపి శ్రేణులు కొడాలి నాని అరెస్టు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నాయి. ఆయన విషయంలో ఎందుకు ఉపేక్షిస్తున్నట్టు అని అనుమానం ఒకటి కలుగుతోంది. అయితే గుడివాడ జంక్షన్ లో కొట్టుకొని తీసుకెళ్దాం అంటూ రెడ్ బుక్కును గుర్తుపెట్టుకొని మాట్లాడారు లోకేష్. కానీ అటువంటిదేమీ కనిపించకపోవడంతో కొడాలి నాని క్షమించేసారని నాయకత్వం పై టిడిపి శ్రేణులు అనుమానిస్తున్నాయి.

## అభివృద్ధిలో జనసేన శ్రేణులు భాగం కావాలి

-మొదటిపేజీ తరువాయి

పైలట్ ప్రాజెక్టుగా పిఠాపురంలో ఇప్పటికే ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, దాని పనితీరును సమీక్షించి రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు. పార్టీ కమిటీల నియామకంలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ స్పష్టం చేశారు. ఐదుగురు సభ్యుల కమిటీలో కనీసం ఒకరు, గరిష్ఠంగా ఇద్దరు వీర మహిళలు ఉండాలని, 11 మంది సభ్యుల కమిటీలో ముగ్గురికి స్థానం కల్పించాలని నిర్ణయించారు. పార్టీలో అంతర్గత వివాదాల పరిష్కారం కోసం కేంద్ర కార్యాలయం పర్యవేక్షణలో 11 మంది సభ్యులతో 'కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్' విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భర్తీ అయిన నామినేటెడ్ పదవుల వివరాలను సమీక్షించిన పవన్, మిగిలిన పదవుల భర్తీలో కూటమి ధర్మాన్ని పాటిస్తూనే, పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వాలని సూచించారు.

## జగన్ హయాంలో భూ రికార్డులు తారుమారు ..

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్‌లతో కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు. చరిత్రలో ఎప్పుడు లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

**వ్యవసాయం ద్వారా ఆరు శాతం ఆదాయం..**

'వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం.. ఈరంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు..

**నదులను అనుసంధానం చేస్తాం..**

'జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థితుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## ఏపీలో ఎన్నికల హడావుడి.. షెడ్యూల్ విడుదల

-మొదటిపేజీ తరువాయి

వెంకట్రామిరెడ్డి ప్యానెల్ పదవీ కాలం ముగియనుంది. ఈ క్రమంలో ఎన్నికలను ఈ నెల(డిసెంబరు) 23వ తేదీన నిర్వహించాలని అప్సా కార్యవర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎన్నికల షెడ్యూల్‌ను అప్సా కార్యవర్గం ప్రకటించింది. తొమ్మిది కేటగిరీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సచివాలయం, అసెంబ్లీతో కలిపి 1200 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు.

ఎన్నికలు జరిగే తొమ్మిది కేటగిరీలు ఇవే..

1) అధ్యక్షుడు
2) ఉపాధ్యక్షుడు
3) ఉపాధ్యక్షుడు (మహిళలు)
4) ప్రధాన కార్యదర్శి
5) అదనపు కార్యదర్శి
6) జాయింట్ సెక్రటరీ (సంస్థలు)
%7) జాయింట్ సెక్రటరీ (క్రీడలు)
8) జాయింట్ సెక్రటరీ (మహిళ)
9) కోశాధికారి పదవులకు ఎన్నికలు జరగనున్నాయి.

ఎన్నికల షెడ్యూల్..
డిసెంబరు 11వ తేదీ జనరల్ బాడీ సమావేశం.
12వ తేదీ నోటిఫికేషన్ విడుదల.
15, 16వ తేదీల్లో నామినేషన్ల స్వీకరణ.
17వ తేదీ నామినేషన్ల స్క్రూటనీ, సాయంత్రం 5 గంటల వరకు ఉపసంహరణ.
23వ తేదీ ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నికలు.
అదే రోజు కౌంటింగ్ , గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించనున్నారు.

## అమరావతి అభివృద్ధికి మరో అడుగు..

-మొదటిపేజీ తరువాయి

కృతికా శుక్లా హజరయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మాట్లాడారు మంత్రి నారాయణ.

రెండో విడత భూ సమీకరణపై ఎమ్మెల్యేలు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు. రాజధానిలో స్మార్ట్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తుండటంతో భూముల విలువ పెరుగుతుందని చెప్పుకొచ్చారు. స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామని వివరించారు. భూ సమీకరణపై ఎమ్మెల్యేలు శ్రావణ్, ప్రవీణ్ రైతులతో మాట్లాడుతున్నారని గుర్తుచేశారు. భూ సమీకరణ కోసం రైతులు గ్రామసభల్లో సమ్మతి తెలిపారని పేర్కొన్నారు మంత్రి నారాయణ. రెండోవిడత భూసేకరణ కోసం గ్రామాల్లో ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 5వ తేదీ తర్వాత రెండో విడత భూ సేకరణ ప్రారంభమవుతోందని తెలిపారు. భూ సమీకరణలో అనుభవం ఉన్న అధికారులను నియమించాలని కలెక్టర్లను ఆదేశించామని అన్నారు. జరీబు భూములు, గ్రామ కంఠాల సమస్యలపై జిల్లా కలెక్టర్లు దృష్టి సారించారని చెప్పుకొచ్చారు. కొంతమందికి వాస్తు ప్రకారం ప్లాట్స్ రాలేదనే ఆరోపణలు ఉన్నాయని.. రైతుల అపోహలు తొలగించటం కోసమే త్రిసభ్య కమిటీ పనిచేస్తోందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## స్థానిక కల్చర్ కనిపించేలా రైల్వే స్టేషన్ నిర్మాణాలు

**ఏలూరు :** ఏలూరు రైల్వే స్టేషన్. పూర్తిగా ట్రెడిషనల్ లుక్ లో ఏలూరు కి దగ్గర్లోని ద్వారకా తిరుమల ఆలయ గోపురాన్ని తలపించేలా రైల్వే స్టేషన్ ను నిర్మిస్తున్నారు. "అమృత్ భారత్ స్టేషన్ " స్కీమ్ క్రింద దేశం లోని చాలా రైల్వే స్టేషన్ లను డెవలప్ చేస్తోంది కేంద్రం. ఒకప్పుడు రైల్వే స్టేషన్ అంటే గుర్తు వచ్చే పాడుబడిన భవనాలు, అపరిశుభ్రం గా ఉండే పరిసరాల స్థానం లో కోట్లు ఖర్చు పెట్టి పూర్తిగా న్యూ లుక్ ఇస్తుంది రైల్వే శాఖ. ఇప్పటికే కొన్ని స్టేషన్ లు రెడీ అయ్యాయి. మరికొన్ని స్టేషన్ ల ఆధునీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి.అయితే ఈ నిర్మాణాల సమయం లో లోకల్ కల్చర్ కు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆమధ్య పూర్తిగా డెవలప్ చేసిన సూళ్లూరు పేట రైల్వే స్టేషన్ కు దగ్గర్లోని చెంగాలమ్మ గుడి ని తలపించే ఎలివేషన్ ఇచ్చారు. ఇప్పుడు ఏలూరు స్టేషన్ కు ద్వారకా తిరుమల టెంపుల్ లుక్ ఇస్తున్నారు.ద్వారకా తిరుమల (చిన తిరుపతి ) కి వెళ్లాలంటే ఏలూరు స్టేషన్ లోనే దిగాలిఏలూరు కి దగ్గర్లోనే ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న తిరుపతి (ద్వారకా తిరుమల ) కి వెళ్లాలంటే ఎక్స్ ప్రెస్ ట్రైన్స్ ఆగేది ఏలూరు స్టేషన్ లోనే. 20 కిమీ దూరం లో ఉన్న భీమడోలు స్టేషన్ లో అన్ని రైళ్ళూ ఆగవు. అందుకే ద్వారకా

# భారతరత్న డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ గారి జయంతి పురస్కారాలు

**ఆళ్లగడ్డ డిసెంబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్ :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు భారతదేశ మొదటి రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ గారి జయంతిని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని పాంపల్లి రోడ్డు వైపు ఉన్న ఇండియన్ గ్లోబల్ హైస్కూల్ లో కరస్పాండెంట్ వై దస్తగిరి భాష వి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ గారి చిత్రపటానికి పూలమాల అర్పించి భారత్ మాతాకీ జై బాబు రాజేంద్రప్రసాద్ జి కి జై వందేమాతరం జయహో భారత్ అంటూ నినాదాలతో జాతీయ జెండాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ దేశంలో అత్యున్నత పదవి పొందిన తొలి వ్యక్తి మన దేశ రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ గారు తన అధికారాన్ని సామాన్యుని సంక్షేమం కోసం విద్యార్థుల విద్య కోసం విదేశీ విధానంలో దౌత్య సంబంధాల కోసం ఎనలేని కృషిచేసిన మహోన్నత వ్యక్తి ఒక ఉపాధ్యాయునిగా, న్యాయవాదిగా, మంచి రచయితగా, గొప్ప స్వతంత్ర సమరయోధుడిగా, గొప్ప వక్తగా, రాష్ట్రపతిగా భారతీయుల గుండెలలో చిరస్మయుడుగా నిలిచిపోయి ప్రజల చేత ముద్దుగా బాబుగా పులంచుకున్న దేశ రత్న బాబు రాజేంద్ర ప్రసాద్ గారు వారు భారత రాజ్యాంగ పరిషత్తుకు అధ్యక్షుడిగా ఎనలేని కృషి చేశారు 1950 సంవత్సరం భారతదేశము గణతంత్ర రాజ్యాంగ అవతరించిన తర్వాత రాజ్యాంగ పరిషత్తు ద్వారా మొదటి రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డా మహోన్నత వ్యక్తి రెండుసార్లు రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డ బాబు రాజేంద్రప్రసాద్ జీవిత చరిత్ర విద్యార్థులకు ఆదర్శం వారు గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితులై సహాయ నిరాకరణ ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమం లో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు బ్రిటిష్ వారి పరిపాలనలో బీహార్లో భూకంపం వచ్చినప్పుడు జైలు నుండి విడుదలై 38 లక్షలు ప్రజల నుండి విరాళాలు సేకరించి నిరాశ్రయులకు సహాయంచేసిన సేవాస్ఫూర్తి మహోన్నతమైనదిఅని కొనియాడారు.



# సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ

**-డిసెంబర్ 21న మైదుకూరులో జిల్లా కౌన్సిల్ నిర్వహణ.**

**-యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు వెల్లడి.**

**బద్వేల్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్) :** అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని, అందులో భాగంగానే డిసెంబర్ 21వ తేదీ మైదుకూరు పట్టణంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. బుధవారం కడపలోని యుటిఎఫ్ భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాలకులు చిత్తశుద్ధి చూపించడం లేదన్నారు. పాలకుల వైఖరి వల్లే ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వ హయంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. రివర్స్ పిఆర్సీ, ఆర్థిక బకాయిలు, డి.ఎ ల చెల్లింపులు లేకపోవడం మూలన ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయని, ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ఉంటుందని భావించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సహకరించారన్నారు. ఎన్నికలకు ముందు కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలను ఇచ్చారని, ఇప్పుడు హామీల అమలులో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం సైతం గత ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే ధ్యేయంగా పాలన సాగిస్తామని ఆర్భాటంగా ప్రకటనలు చేసిన కూటమి నేతలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయ చూస్తున్నారని ఆరోపించారు. బోధనేతర కార్యక్రమాలలో ఉపాధ్యాయులను నిరంతరం భాగస్వాములను చేస్తూ బోధనకు దూరం చేస్తున్నారన్నారు. 12వ పిఆర్సీని అమలు చేసి మెరుగైన వేతనాలను అమలు చేస్తామన్న ప్రభుత్వం, పి ఆర్సీ గడువు ముగిసి రెండేళ్లు కావస్తున్నా కమీషన్ ను నియ మించకుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇవ్వాల్సిన డి.ఎ లను సైతం సక్రమంగా చెల్లించక పోవడం దుర్మార్గమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను అధికారంలోకొచ్చిన ఆరు మాసాలలోగా చెల్లిస్తామని ప్రకటించినా మాట నిలబెట్టుకోలేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవన్మరణ సమస్య అయిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే దిశగా ఒక్క అడుగు కూడా పడలేదన్నారు. 2003 డీఎస్సీ వారికి కేంద్ర ప్రభుత్వ మెమో 57 అనుసరించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడంలో జాప్యం సరికాదన్నారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధనకు కృషి చేయకపోవడం తగదన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయు లకు టెట్ పరీక్షను నిర్వహించాలనుకోవడం సరికాదన్నారు. 25 ఏళ్ల పైబడి బోధనలో ఉన్న ఉపాధ్యాయులకు ఇప్పుడు పెట్టి నిర్వహించాలనుకోవడం సహేతుకం కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం ద్వారా విద్యాహక్కు చట్టంలో సవరణకు కృషి చేయాలని వారు కోరారు. ఈ సమస్యల సాధన కోసం జిల్లా, రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను వేదికగా చేసుకొని సమస్యలపై చర్చించి పోరాట కర్తవ్యాలను రూపొందిస్తామని తెలిపారు. అందులో భాగంగానే డిసెంబర్ 21వ తేదీ మైదుకూరులో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తున్నామని, ఈ సభకు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీరాజా, జి.వి.రమణ లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. విద్యారంగంపై, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించి, ఉద్యమ కార్యాచరణను రూపొందించే ఈ సమావేశంలో ఉపాధ్యాయ లోకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఈరి బాల జోజి, బి.ప్రసన్న లక్ష్మి వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.




## నూతన సిపిఐ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా నాయకులు కామ్రేడ్ నబి రసూల్

**సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ సుల్తాన్**



**ప్రజా జ్యోతి తుగ్గలి :** తుగ్గలి మండల పరిధిలోని బొందిమడుగు గ్రామంలో నూతన సిపిఐ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ గుర్తుగా మారెళ్ళ నుంచి మారేళ్ల కామ్రేడ్స్ మంకె నరేంద్ర సున్నపు శ్రీరాములు చదువుల కాశీనాథ్ అమరజీవి కామ్రేడ్ చదువులు రామయ్య గారి చిత్రపటాన్ని బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు కామ్రేడ్.. నబి రసూల్ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ సుల్తాన్ మరియు జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ రోల్లపాడు వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జరిపించారు ఈ కార్యక్రమానికి బొందిమడుగుల కామ్రేడ్స్ తో పాటు మారెళ్ళ పెండేకల్లు రాంపల్లి రామ కొండ గ్రామాల నుంచి కార్యకర్తలు హాజరై దిగ్విజయంగా సిపిఐ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు

## ప్రజా దర్బార్ ద్వారా వినతులు స్వీకరించనున్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**డిసెంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి 04-12-2025 తేదీ గురువారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు తమ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల నుండి వినతులను నేరుగా స్వీకరిస్తారు. ప్రజలు తమ సమస్యల ను,విజ్ఞప్తులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి నేరుగా తెలియజేయడానికి ఇది ఒక మంచి అవకాశం. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నామని ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

## వేగం కన్న ప్రాణం మిన్న.. రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన

**పత్తికొండ రూలర్ సీఐ పులి శేఖర్**

**తుగ్గలి ఎస్సై బాల నరసింహులు**



**ప్రజా జ్యోతి తుగ్గలి :** తుగ్గలి గ్రామంలోని పత్తికొండ రోడ్డులో నోవి స్కూల్ సమీపంలో హెల్మెట్ డ్రైవింగ్ గురించి అవగాహన కార్యక్రమం కర్నూలు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పత్తికొండ రూరల్ సీఐ శ్రీ పులి శేఖర్ , తుగ్గలి ఎస్సై బాల నరసింహులు , సిబ్బందితో కలిసి నిర్వహించడం జరిగినది. దూర ప్రాంతమైనా, దగ్గరి ప్రాంతమైనా మోటార్స్ సైకిల్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, అది మీ ప్రాణ రక్షణకే కాకుండా మీ కుటుంబ రక్షణగా ఉపయోగపడుతుందని అన్నారు. కొన్ని సందర్భాల్లో మన తప్పు లేకపోయినా ఎదుటి వ్యక్తుల నిర్లక్ష్యము, అది వేగము వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అలాంటి సందర్భంలో కూడా హెల్మెట్ మన ప్రాణ రక్షణకు ఉపయోగపడుతుందని. కొత్త చట్టాల ప్రకారము హెల్మెట్ ధరించని వారికి అధిక జరిమానాలు వివరించబడతాయని కావున ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించవలసినదిగా తెలియజేశారు,

## రైతు సేవా కేంద్రాలలో రైతన్న మీకోసం కంక్లూషన్ కార్యక్రమం నిర్వహించినమండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు



**ప్రజా జ్యోతి తుగ్గలి :** తుగ్గలి మండల పరిధిలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో బుధవారం రోజు మండలంలోని రైతన్న మీకోసం కంక్లూషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారుల సురేష్ బాబు మాట్లాడుతూ,దీని ముఖ్య ఉద్దేశము ప్రభుత్వం ప్రకటించిన ఐదు ముఖ్యమైన కార్యక్రమాలను ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలని ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని గ్రామంలోని పెద్దలు మహిళలు నాయకులు ఇతర రైతులు అందరినీ కలుపుకొని మన మండలము మన గ్రామాలు ఏ విధంగా చేస్తే బాగుపడతాయో అని ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేయడానికి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది రెండు రోజులు, మండలం యొక్క కార్యాచరణను తయారుచేసి జిల్లా స్థాయి పంపియడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కె,భాస్కర్ , కె,రంగస్వామి,రైతులు ఏఈవోలు సరస్వతి, నారాయణ, వీఐఏ సూర్య ప్రకాష్ రెడ్డి ,ఎంపీలు స్రవంతి చైతన్యశ్రీ పాల్గొనడం జరిగింది

## సీఎం సహాయక నిధి రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ డిసెంబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ తాలూకా బాధిత 48 మంది కుటుంబాలకు 22,62,837/- వేల రూపా యల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మె ల్యే భూమా అఖిలప్రియ బాధితులకు అ ందజేయడం జరిగింది.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు మరియు సీఎం నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త మృతి



**ఆళ్లగడ్డ డిసెంబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ మం డలం కోట కందుకూరు గ్రామానికి చెందిన భూమా కుటుంబ వీరాభిమాని దండు సుధాకర్ గత రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడని విషయం తెలుసుకు న్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అక్కడికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది.

## ఎస్ఎఫ్ఐ 50వ స్వర్ణోత్సవ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.

**ఎస్ఎఫ్ఐ పత్తికొండ మండల కార్యదర్శి విష్ణు**



**ప్రజా జ్యోతి పత్తికొండ :** ఆలూరులో ఈనెల 4-5 తారీకుల్లో ఆలూరు పట్టణంలో జూనియర్ కళాశాల ఆడిటరియంలో జరుగుఎస్ఎఫ్ఐ 50వ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని పత్తికొండ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విష్ణు పిలుపునిచ్చారు. బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలూరు పట్టణంలో 4 5వ తారీఖుల్లో జరిగే ఎస్ఎఫ్ఐ 50వ స్వర్ణోత్సవ మహాసభలకు పత్తికొండ నుండి మండల పరిధిలో ఉన్న అన్ని కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెస్సు బిల్లులు నెలకు ?3,000 ఇవ్వాలనిచదువు పోరాడు నినాదంతో విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతున్నా ఏకైక విద్యార్థి సంఘం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అని కొనియాడారు. ఎస్ఎఫ్ఐ 50వ స్వర్ణోత్సవ జిల్లా మహాసభలను ఆలూరులోని డిసెంబర్ 4,5 తేదీలలో నిర్వహిస్తున్న సందర్భంగా ఆలూరు జూనియర్ కళాశాల ఆడిటరియంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కే నరేంద్ర, కోశాధికారి ఎం ధర్మ తేజ, కార్యవర్గ సభ్యులు వి. వినయ్ కుమార్, ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ ఆర్ కాలనీలో దొంగలు

## మాయమైపోతున్న సామాగ్రి




**కుక్కునూరు,ప్రజా జ్యోతి,డిసెంబర్ 3 :** మండలంలోని వెంకటాపురం ఆర్ అండ్ ఆర్ కాలనీలో నిర్మించిన ఇళ్లలో విలువైన సామాగ్రి మాయమైపోతున్నాయి.నిర్వాసితుల కోసం నిర్మించిన ఇండ్లలోకి నిర్వాసితులను తరలించకపోవడంతో పిచ్చిరొట్టతో పాడుపడ్డ ఇండ్ల లాగ తయారవుతున్నాయి.కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కట్టిన ఇల్లు దొంగల పాలవుతున్నాయి.వాటిలోని తలుపులు,కిటికీలు,ఎలక్ట్రానిక్ సామాన్లు దొంగలించకపోతున్నారు.కాలనీలోని హెల్త్ క్లినిక్ సెంటర్ లో బాత్ రూమ్ ఫింగాని ప్లేట్స్ ఎత్తుకెళ్లారు. రైతు భరోసా కేంద్రంలో పెద్ద తలుపు మాయం చేశారు. కాలనీలో కరెంట్ కొసం పెట్టిన ట్రాన్స్ఫార్మర్స్ పగలుకొట్టి కాపర్ తరలించారు.ఏ కిటికీ చూసినా గ్లాస్ పగలుకొట్టి ఉండటం తప్పితే మరేమీ లేదు.ఇక నిర్వాసితులు వచ్చే సరికి ఇటుకలు,గోడలు తప్ప మరేమీ మిగిలేటట్టు లేదు.దొరలు దోచుక పోయో దొంగలు ఎత్తుగా పోయో అన్నట్టు అంతా మాయం చేస్తున్నారు.డంపింగ్ యార్డు కోసం నిర్మించిన సుమారు 30 అడుగుల షెడ్డు,పై రేకులు ఎత్తుకెళ్లారు.నిర్వాసితుల కోసం విలువైన సామగ్రి ని కోట్ల రూపాయలు పెట్టి కొనటం,మనది కాదులే అన్నట్టు వదిలేయటం. నిర్మించిన ఇండ్లను నిర్వాసితులకు అప్పజెప్పేస్తే ఎవరి ఇల్లు వాళ్ళు కాపాడుకుంటూ విలువైన వస్తువులకు భద్రత ఉండేదికదా అంటూ నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు




**డిసెంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రైతుల కోసం ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన "రైతన్న మీ కోసం %-% సీఎం నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమం" ను సీవీఎస్సీ, ప్రొద్దుటూరు ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు పాలుపంచుకున్నారు. చెన్నమ్రాజుపల్లి, కమనూరు, కొర్ర పాడు, రాజుపాలెం గ్రామాలలోని రైతు సేవా కేంద్రాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రైతులతో కలిసి సీఎం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో గౌరవ ముఖ్యమ ంత్రి రానున్న 5 ఏళ్ల వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, రైతును "రాజు" చేసే దిశగా ప్రభుత్వం చేపట్టనున్న చర్యలు, ఆధునిక సాంకేతికత, మద్దతు పథకాలు, మార్కెట్ వ్యవస్థ బలోపేతంపై వివరించారు. తదుపరి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ రైతులతో పరస్పరం చర్చించి, రాబోయే వ్యవసాయ సంస్కరణలు మరియు రైతు సంక్షేమ చర్యలపై అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. డి. ఇందిర, డా. కె. జ్యోతి, డా. అనుషా, డా. పాండురంగా రెడ్డి గార్లు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం విద్యారు ్థలకు వ్యవసాయ రంగ వాస్తవ పరిస్థితులు, రైతుల సమస్యలు, ప్రభుత్వ చర్యలపై ప్రత్యక్ష అనుభవాన్ని అందించడంతో పాటు సమాజ సేవ పట్ల అవగాహనను మరింత బలోపేతం చేసింది.

# జమ్మలబండలో రైతన్న మీకోసం కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**గుడిబండ, (ప్రజాజ్యోతి) డిసెంబర్ 3 :** గుడిబండ :మండలం పరిధిలో జమ్మలబండ గ్రామపంచాయతీలో "రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి శ్రీ డి. శ్రీనాథ్ మూర్తి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు, గ్రామ ప్రజలకు అన్నదాత సుఖీభవ సహా పలు రైతు సంక్షేమ పథకాలపై వివరంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలపై ప్రచార పోస్టర్లను ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్ద తిప్పరుద్రప్ప, బీసీ సెల్ అధ్యక్షుడు జయరామన్న, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, బిమేష్, యూనిట్ ఇంచార్జ్ నాగేంద్ర, వ్యవసాయ అధికారి ప్రకాష్, జమ్మలబండ పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతన్నా! మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి.




**డిసెంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు మండల పరిధిలోని ఉప్పరపల్లె గ్రామం నందు రైతన్నా! మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో జె డి ఏ చంద్రానాయక్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వద్ది సురేఖ, ఏడి అనిత, ఉప్పరపల్లె సుధాకర్ రెడ్డి,రామచంద్రా రెడ్డి,బొజ్జవారి పల్లె లక్ష్మయ్య, ఏవో వరహరి, లింగాపురం ఏజిఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి,కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి,రైతులు,వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జి.కొండూరు సచివాలయంలో దయాన స్థితిలో రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ చిత్రపటం..!!



## రాజ్యాంగ నిర్మాతకే అవమానమా...!!

## వివేకమా...అవివేకమా...!!

**జి.కొండూరు:( డిసెంబర్ 03, ప్రజా జ్యోతి బి.నాగేశ్వరరావు):** భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ కోవిదుడు, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన సమసమాజ స్వాప్నికుడు, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక ఆశాజ్యోతి. ఒక చైతన్య కేతనం. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వాల మేలుకలయిక ఆయన. మహర్ కులంలో జన్మించి, విద్యార్థి దశ నుంచే సమాజం చేత దుర్భరమైన వివక్షను, అవమానాలను ఎదుర్కొన్న అంబేద్కర్ గొప్ప మానవతావాది, సమతావాది, హేతువాది, స్వేచ్ఛావాది. చిన్నతనం నుంచే నిరుపేద దళిత వర్గాల సముద్ధరణే లక్ష్యంగా జీవించాడు.ఆయన ఏ వృత్తి చేపట్టినా తన లక్ష్యానికి మాత్రం దూరం కాలేదు. అదే సమయంలో తన రచనా వ్యాసంగాన్నీ విడువలేదు. ఉన్నత విద్య అభ్యసించిన ఆయన, తన విజ్ఞానాన్ని ఆర్థిక ప్రయోజనాలకు కాక సాంఘిక సంస్కరణలకు, సమాజానికి వినియోగించిన త్యాగశీలి. మతం పేరుతో మనుషులలో అంతరాలు నిర్మించి, వాటిని తమ స్వప్రయోజనాల కోసం వ్యవస్థలుగా మార్చిన మతోన్మాదుల సిద్ధాంతాలను ఖండించారు. సర్వమానవ సమానత్వాన్ని సహేతుకంగా నిరూపించిన సమతావాది అంబేద్కర్....!!!అలాంటి అంబేద్కర్ చిత్రపటాన్ని ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి కొండూరు సచివాలయంలో దయానియస్థితిలో కింద పడేయడం, ఎంతవరకు కరెక్ట్ అంటూ...... సచివాలయం కి వచ్చిన లబ్ధిదారులు పలువురు ఆవేదన చెందుతున్నారు. కనీసం అధికారులైన పట్టించుకోని రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ కు గౌరవ్రదాలు అందించి ఆయన చిత్రపటాన్ని గోడకి తగిలిం చకుండా... ఇలా పక్కన పడేయడం పై పలువురు లబ్ధిదా రులు మండిపడుతున్నారు. ఒకవేళ చిత్రపటం పగిలిపోతే చిత్రపటాన్ని తీసి మరొకచోట ఉంచాలే కానీ, చిత్రపటాన్ని కింద పడేయడం కరెక్ట్ కాదని, పలువురు ఆవేదన చెందుతున్నారు. నేడు అనేక సభల ద్వారా పలు రాజకీయనేతలు... ప్రభుత్వ ఉద్యోగులు సైతం..రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి..గొప్పలు చెబుతూ ఉంటారని,ఇలాంటి తరుణంలో...డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రప టాన్ని జి.కొండూరు సచివాలయంలో... కిందపడేసి,పక్కన పెట్టడం ఎంతవరకు సబబు అని పలువురు రాజ్యాంగ సృష్టికర్త అభిమానులు ఆవేదన చెందుతున్నారు. డాక్ట ర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని గోడకు తగిలించాలని హితవు పలుకుతున్నారు.

# దీర్ఘకాలిక ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపడుతూ నూతన ఒరవడి కి శ్రీకారం చుట్టిన కడప జిల్లా కలెక్టర్



**డిసెంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** పెండింగ్ భూ సమస్యల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి..! జిల్లా లో దీర్ఘకాలికంగా రెవెన్యూ డివిజన్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి వై ఎస్ ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇందు లో భాగంగా బుధవారం కలెక్టరేట్ లోని సభాభవన్ లో..ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ను నిర్వహించారు. ఈ ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తో కలసి ప్రజా పిర్యాదులను పునఃపరిశీలన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోంది. ప్రభుత్వం అందించే సేవలో రెవెన్యూ సేవలు ప్రధానమైనవి. ఇందు లో భాగంగా దీర్ఘకాలికంగా పరిష్కారం కాని భూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించారు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి... ఇందుకు ఆర్ డి ఓ లు వారి పరిధి లో గల మండలాల వారీ గా అధికారులు, రికార్డులతో సహా హాజరు అయ్యారు. ప్రజా ఫిర్యాదులలో రెవెన్యూ,భూ సమస్యలు, కోర్టు వ్యవహారాలు, కుటుంబ భాగ పరిష్కారాలు తదితర అంశాలకు సంబంధించిన అందిన అర్జీలపై ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి పలు సూచనలు, సలహాలు అందించారు. వీటి తో పాటు గా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి,రాష్ట్ర విద్యాశాఖ మంత్రులకు ఈ జిల్లా కు సంబంధించి అందిన పిర్యాదులను మరియు రెండు సార్లు కన్నా ఎక్కువ సార్లు ఫిర్యాదు చేసిన వారి పిర్యాదుల పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టర్ ప్రతి అర్జీదారులతో వ్యక్తిగతంగా మాటాడుతూ రెవెన్యూ కు సంబంధించి గ్రామస్థాయి రికార్డులు తో సరిచూసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. ప్రజా ఫిర్యాదుల పెండెన్సీ నమోదు శాతం "0" స్థాయి లోకి వచ్చేలా! ఫిర్యాదులన్నింటినీ పునఃపరిశీలించి అర్జీ దారులకు సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తున్నారు. దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం పరిధి లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతూ.. కుటుంబ తగాదాల నేపథ్యంలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అర్జీదారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు వారి వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు ఎలాంటి కొరత లేకుండా సీటింగ్,భోజన సదుపాయాలను కల్పించడం జరిగింది. వై ఎస్ ఆర్ కడప జిల్లా లో ప్రజా పిర్యాదుల పరిష్కారం నకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చేస్తున్న కృషి కి అర్జీదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ ప్రత్యేక ఫిర్యాదుల డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప,జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహ న్, చిన్నయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, సర్వే ల్యాండ్స్ ఏడీ మురళీ కృష్ణ,అన్ని మండలాల తహశీల్దార్లు, ఆర్ఐలు, అధికారులు పాల్గొన్నాం

# గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం

ఎమ్మెల్యే సురేంద్ర బాబు.

13 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే.

గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం.





**కళ్యాణదుర్గం ఇంఛార్జి మంజునాథ్.బీ డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి). :** శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామంలో 13 లక్షల రూపాయల వ్యయం తో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక సర్పంచ్ అనురాధ ధనుంజయ టీడీపీ సీనియర్ నాయకులు,అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నారని,అందులో భాగంగానే ప్రతి గ్రామంలోను సీసీ రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు.గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గ్రామాల్లో మౌళిక సదుపాయలు అయిన సీసీ రోడ్లు, తాగునీరు,వీధి బల్బులు,పారిశుధ్యమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధిలో మరింత వెనుకబడి పోయాయని,కనీసం గ్రామాలకు రహదారులు కూడా నిర్మించకుండా వదిలేశారని, నేడు వాటిని కూడా మంజూరు చేయించి రోడ్లు వేయిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

# తెలుగు గంగ చివరిఆయకట్టుకు ఏప్రిల్ చివరి వరకు సాగునీరు ఇవ్వండి.


-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం



**రుద్రవరం డిసెంబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్ :** నంద్యాల కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన సాగునీటి సలహా మండలి సమావేశంలో పాల్గొన్న జిల్లా మంత్రులు, ఇరిగేషన్ అధికారులు, కలెక్టర్ కలసి తెలుగు గంగా ఆయకట్టు కింద వరి పంట వేయవద్దు, చివరి భూముల వరకు వరి పంటకు సాగునీరు ఇవ్వలేము కేవలం ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోమని చెప్పడం చాలా అన్యాయం అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి .రామచంద్రుడు రుద్రవరం మండలంలో జరిగిన సమావేశంలో అన్నారు. జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులలో నీరు సమృద్ధిగా ఉన్నప్పుడు కూడా కేవలం ఆరుతడి పంటలకు మాత్రమే, మార్చి 31 వరకు సాగు నీరు అందిస్తాం అనడం జిల్లా రైతాంగాన్ని మోసం చేయడమేనని అన్నారు. ఇప్పటికే జిల్లాలో అధిక వర్షాల వల్ల మొక్కజొన్న, వరి,మినుము, ఉల్లి, మిరప పంటల దిగుబడి సగభాగం తగ్గిపోయిందని, ఉన్న వాటిని అమ్ముకుందామంటే మద్దతు ధరలు కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వాలు ఏర్పాటు చేయక తీవ్రంగా నష్టపోయిన రైతాంగం కనీసం ఖరీఫ్ సీజన్లోనైనా వరి పంట సాగు చేసుకోని అప్పులు తీర్చుకోవచ్చు అని ఆశ పడివరి నారుమల్లు పోస్తున్నారు. వరి పండించే రైతుల్ని మోసం చేసే విధంగా ఉన్న సలహా మండలి తీర్మానాన్ని తెలుగు గంగ ఆయకట్టు రైతులందరూ వ్యతిరేకించాలని ఏప్రిల్ చివరి వరకు, వరి పంట పూర్తయ్యే వరకు సాగునీరు ఇవ్వాలని, ఆళ్లగడ్డ నియోజకవర్గం ఆయకట్టు భూములకు నీరందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతాంగం ఆందోళన చేస్తారని అందుకు ప్రభుత్వమేబాధ్యత వహించాల్సి వస్తుందని తెలియజేశారు. సకాలంలో విత్తనాలు ఇవ్వలేరు. సరిపడా ఎరువులు ఇవ్వరు. అంటే నష్టపరిహారం ఇవ్వరు. పంటల బీమా వర్తింప చేయరు. పండించుకున్న పంటకు మద్దతు ధర అమలు చేయరు. చివరకు పకృతి కనికరించి సాగు నీటిప్రాజెక్టులు నిండా ఉన్న కూడా పంటలు పూర్తయ్యే వరకు సాగునీరు ఇస్తామని చెప్పలేరు. ఎలా జిల్లా రైతాంగం బతకాలి. ప్రచారంలో రైతు ప్రభుత్వం. ఆచరణలో రైతుల నడ్డి విరిచే ప్రభుత్వం. రైతుల పట్ల కనికరం లేని పాలకులారా సాగు నీటి విడుదల విషయంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం రైతాంగానికి , వరి పండించే రైతాంగానికిఅన్యాయం చేయవద్దు. ఈ రైతు సంఘం నాయకులు నరసయ్య, శ్రీనివాసులు, లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.


## సచివాలయంలో ప్రభుత్వ ఆదేశాలు లేకుండానే... ఇంటి స్థలాల కోసం అర్జీలు..!!

# నిజమా..అబద్ధమా..!



ఒక్కొక్క అర్జీ 50 రూపాయలు..!!
పంచాయతీ సెక్రెటరీ
తెలియకుండానే వసూళ్లు..!!
నివేసన స్థలాల అంటూ...
ఆకతాయిల వదంతులతో...
లబ్ధిదారులు అయోమయం..!!!"

**జి.కొండూరు:( డిసెంబర్ 03, ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**మండల కేంద్రమైన జి.కొండూరులో... గత వారం రోజుల నుంచి ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు ఇస్తుందనే ఉద్దేశంతో....అనేకమంది లబ్ధిదారులు పనులు సైతం మానుకొని ఇళ్ల స్థలాల కోసం గ్రామ సచివాలయాల వద్దకు వచ్చి అర్జీలు అందజేస్తున్నారు.వాస్తవంగా స్థలం ఉన్నవారికి.... ఇల్లు కట్టుకోవడానికి రెండున్నర లక్షల రూపాయలను కేంద్ర ప్రభుత్వం అందజేస్తుంది. ఇందు నిమిత్తం స్థలాలు ఉన్నవారు ఇల్లు కట్టుకునే వారికి అర్జీలు పెట్టుకోవాల్సిందిగా, ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.కానీ ఇళ్ళ స్థలాల కోసం అర్జీలు పెట్టుకోమని ప్రస్తుతం ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు.ఈ తరుణంలో... కొందరు రెవెన్యూ, గ్రామపంచాయతీ సచివాలయం అధికారుల కింద పనిచేసే కొంతమంది సిబ్బంది ఒకళ్ళు, ఇద్దరు ఆకతాయిలు దురుద్దేశంతో డబ్బులు వసూలు చేసుకోవడానికి ఇళ్ల స్థలాలు



కోసం అర్జీలు పెట్టుకోండి అంటూ... లబ్ధిదారులకు ప్రచారం చేసినట్టు వినికిడి.ఇదే తరుణంలో ఆకతాయిలు చేసే వదంతులతో .... లబ్ధిదారులు ఇళ్ళ స్థలాల కోసం అర్జీ పెట్టుకోవడానికి వస్తుంటే... వాళ్లకి ఎటువంటి సమాచారం తెలపకుండా, పంచాయతీ సెక్రెటరీ బసవలింగేశ్వరరావు కి తెలియకుండా,ఒక్కొక్క అర్జీకి 50 రూపాయలు చొప్పున వసూలు చేస్తూ, జేబులు నింపుకుంటున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. నివేశన స్థలం కావాలని తలిచే నిజమైన లబ్ధిదారులు ఆశతో 50 రూపాయలు చెల్లించి అలాగే ఆర్జీ పూర్తి చేసుకోవడానికి మరొక 50 రూపాయలు,అదనంగా చెల్లించి వంద రూపాయల ఖర్చు పెట్టి, అలాగే దూరపు ను ంచి వచ్చే లబ్ధిదారులు చార్జీల నిమిత్తం మరొక 50 రూపాయలు ఖర్చు పెడుతూ,పనులు మానుకొని సుమారు 200 రూపాయలు దాకా ఖర్చులు పెట్టి అర్జీలను పూర్తి చేసి అధికారులకు ఇచ్చిన ప్రయోజనం లేకపోవడం విశేషం...!! దీనిపై పంచాయతీరాజ్ సెక్రెటరీ బసవలింగేశ్వరరావు ను, రెవెన్యూ శాఖ అధికారి వీఆర్వో అనూష ను,విలేఖరి వివరణ కోరగా.... స్థలాలు పెట్టుకోమని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వలేదని.... కేవలం స్థలాలు ఉన్నవారికి మాత్రమే ఇంటి నిర్మాణం కోసం రెండున్నర లక్షలు లబ్ధి పొందేటందుకు లబ్ధిదారులను అర్జీలు పెట్టుకోమని,అందు నిమిత్తం అర్జీలను స్వీకరించమని, ప్రభుత్వ ఆదేశాలు వచ్చాయని అందుకోసమే అర్జీలు స్వీకరిస్తున్నామే కానీ, నివేశన స్థలాలు కోసం కాదని అధికారులు తెలిపారు. ఇప్పటికైనా కొందరు ఆకతాయిలు సొమ్ము చేసుకోవడానికి వదంతులు సృష్టించిన మాటలను లబ్ధిదారులు పరిణలోకి తీసుకోకుండా జాగ్రత్త వహించాలని పంచాయతీరాజ్ సెక్రెటరీ బసవలింగేశ్వరరావు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న మైదుకూరు అధికారులు



**డిసెంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మైదుకూరు జాతీయ రహదారి పై కూలీల ఆటో ను డికొన్న కారు. దగ్గర ఉండి క్షతగాత్రులకు సేవా లందించిన అర్బన్ సి. ఐ రమణారెడ్డి మునిసిపల్ కమీషనర్ రంగస్వామి. అరుమంది కూలీలకు గాయలు ,ఇద్దరి పరిస్థితి విషయం. గాయపడిన వారిని అంబులెన్సు లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి తరలింపు. కూలీలు వెదురురు కు కూలి పనికి వెళ్లి వస్తుండగా ఘటన. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు.

## బ్రహ్మ సాగర్ డ్యాం నందు జిల్లా అధికారులతో కలిసి చేప పిల్లలను వదిలిన మైదుకూరు ఎమ్మెల్యే



**డిసెంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** బ్రహ్మం సాగర్ డ్యామ్ నందు ఫిషరీస్ విభాగ జిల్లా అధికారులతో కలిసి 12 లక్షల చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్. అనంతరం మైదుకూరు ఎర్ర చెరువులో 2 లక్షల చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేపల పెంపకంతో మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గ్రామీణ ప్రాంత ఆర్థిక అభివృద్ధిలో చేపల పెంపకం కూడా ఒక భాగమని తెలిపారు. చేపలను ఆహారంగా తీసుకోవడం మంచి పోషకాహార భద్రతను చేకూరుస్తుంది.కూటమి ప్రభుత్వం చేపల పెంపకానికి అవసరమైన అన్ని రకాల ప్రోత్సాహలు అందిస్తుంది. ఎమ్మెల్యే తో పాటు స్థానిక టిడిపి నాయకులు చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు.

## రైతులకు ప్రత్యక్ష లాభం చేకూరే విధంగా పంటలపై సలహాలు: కలెక్టర్ డాక్టర్ ఏ సిరి



**ఏమ్మిగనూరు డిసెంబర్ 03(ప్రజా జ్యోతి ):** మండలం లో కృషి విజ్ఞాన కేంద్రంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి ఈరోజు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీక్) బనవాసిని సందర్శించారు. ఈ సందర్భంగా కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే. రాఘవేంద్ర చౌదరి కేంద్రం చేపడుతున్న పరిశోధనలు, రైతుల కోసం అమలు చేస్తున్న సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు, ప్రదర్శనల ఫలితాలు మరియు జిల్లా వ్యవసాయ అభివృద్ధికి కేవీకే చేస్తున్న కృషిని వివరిస్తూ సవివరంగా ప్రెజెంటేషన్ ఇచ్చారు.కలెక్టర్ శాస్త్రవేత్తలతో చర్చించి, పంటలలో కొత్త సాంకేతికతలు, వాతావరణ మార్పులు%-%పంట నిర్వహణ, నీటి సంరక్షణ, పోషక నిర్వహణ, పురుగుల సమగ్ర నిర్వహణ వంటి ముఖ్య అంశాలపై జిల్లాకు అనువైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించే దిశగా సూచనలు చేశారు. రైతులకు ప్రత్యక్ష లాభం చేకూరే విధంగా ప్రాంగణ ప్రదర్శనలు, ఫీల్డ్ విజిట్లు, డిజిటల్ ఎక్స్టెన్షన్ సేవలను మరింత విస్తరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ వివరించారు. జిల్లాలో వ్యవసాయ%-%తోటల రంగ సామర్థ్యాన్ని పెంచడానికి కేవీకే, వ్యవసాయ శాఖ, తోటల శాఖ మరియు మైదాన స్థాయి అధికారులతో సమన్వయం బలపరచాలని వెల్లడించారు. కేవీకే తీసుకుంటున్న నవీన కార్యక్రమాలను అభినందిస్తూ, భవిష్యత్‌లో మరింత ప్రభావవంతమైన సాంకేతిక సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏ డి ఏ మొహమ్మద్ ఖాద్రి ,ఏమ్మిగనూరు ఏ ఓ శివశంకర్ , ఉద్యానవన శాఖ అధికారి బి. శ్రీ వాణి, మరియు కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ వ్రతం సందర్భంగా తాడిపూడి గ్రామంలో గొప్ప అన్న సమారాధన



**తాళ్లపూడి, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో ప్రతి సంవత్సరం మార్గశిర మాసంలో వచ్చే హనుమాన్ వ్రతం సందర్భంగా గుర్రాల పోసియ్య దొర, గ్రామస్తుల ఆధ్వర్యంలో సుమారు 2000 మందికి అన్న సమాధానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తాంజనేయ కమిటీ సభ్యులు గుర్రాల పోసియ్య దొర మాట్లాడుతూ తాడిపూడి గ్రామంలో హనుమాన్ వ్రతం పురస్కరించుకొని 36 సంవత్సరాల నుండి గోదావరి ఒడ్డున వేంచేసియున్న భక్త ఆంజనేయ స్వామి గుడి వద్ద గ్రామస్తులు సహకారంతో హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గొప్ప అన్న సమారాధన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు.దాదాపు 40 సంవత్సరాల క్రితం గోదావరి ప్రవాహంలో వచ్చిన హనుమంతుడి విగ్రహాన్ని నది ఒడ్డున ప్రతిష్టించి నిత్యం పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే మార్గశిర మాసంలో వచ్చే హనుమాన్ వ్రతంపురస్కరించుకుని చుట్టుపక్కల గ్రామా ప్రజలకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇటువంటి గొప్ప కార్యక్రమం నా చేతుల మీదగా జరగడం నాకు చాలా ఆనందంగా ఉన్నారు. ఈ సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమానికి సహకరించిన తాడిపూడి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గుడిబండలో వ్యవసాయ అవగాహన వర్క్‌షాప్‌లు, సబ్సిడీ విత్తనాల పంపిణీ



**గుడిబండ,( ప్రజా జ్యోతి) డిసెంబర్ 3:** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "రైతన్న మీకోసం" కార్యక్రమం భాగంగా గుడిబండ మండలంలోని రైతు సేవ కేంద్రాల్లో వ్యవసాయ అవగాహన వర్క్‌షాప్‌లు నిర్వహించబడ్డాయి. నవంబర్ 24 నుంచి డిసెంబర్ 3 వరకు సాగిన ఈ కార్యక్రమంలో రైతులకు శాస్త్రీయ సాగుపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా అధికారులు పలు అంశాలపై దృష్టి సారించారు.వర్క్‌షాప్‌లలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన పంచ సూత్రాలు ౧ నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు ౧ రైతులకు వివరించారు. రబీ 2025-26, ఖరీఫ్ 2026, రబీ 2026-27 సీజన్లకు సంబంధించి వ్యవసాయ ప్రణాళికలపై చర్చలు జరిగాయి.అధికారులు ప్రకృతి వ్యవసాయంపై రైతులను ప్రోత్సహిస్తూ, అధిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. నీటి ఆధారిత పంటలతో పాటు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని, సూక్ష్మ పోషకాలు, పంట మార్పిడి వంటి శాస్త్రీయ పద్ధతుల అమలుపై అవగాహన కల్పించారు. డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాల వినియోగంపై ప్రదర్శనలు నిర్వహించారు.ఇక రబీ 2025 సీజన్‌కు సంబంధించి బోరు నీటి ఆధారిత రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ ప్రారంభమైంది. మండలానికి 200 క్వింటాళ్లు కేటాయించగా, రైతులు బోరు బిల్, ఆధార్, వన్ బై పాస్‌బుక్‌తో రైతు సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే రాళ్లపల్లి, తాళ్లకేర, దేవరహట్టి రైతు సేవ కేంద్రాల్లో సబ్సిడీ జిప్సం అందుబాటులో ఉంది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవ కేంద్ర సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు. వర్క్‌షాప్‌ల ద్వారా రైతుల్లో శాస్త్రీయ సాగుపై అవగాహన పెరిగి, దిగుబడులు మెరుగవుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు

## ప్రజా పద్దుల కమిటీ సమావేశంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ





**ఎమ్మిగనూరు డిసెంబర్ 03(ప్రజా జ్యోతి ):**ఏపీ అసెంబ్లీలో నేటి నుంచి రెండ్రోజుల పాటు జరగనున్న ప్రజాపద్దుల కమిటీ సమావేశంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే, పీఏసీ సభ్యులు జయనాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల మీద సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, వాటి వివరాలు, ఖర్చులు పరిశీలించి ముఖ్యమైన వాటిని ప్రత్యేక శ్రద్ధతో పూర్తిచేయాలని చర్చించారు.

## కోమనూతల పాఠశాలలో లింగాల పోలీసుల ఆధ్వర్యంలో అవగాహణా కార్యక్రమం



**డిసెంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** లింగాల మండల ఎస్సై అనిల్ కుమార్ ఎంఈఓ 1 విశ్వనాథ్ రెడ్డి ఎంఈఓ 2 రామకృష్ణయ్య కోమనూతల ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై అనిల్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మొబైల్ వాడటం వలన జరిగే నష్టాలు,సైబర్ క్రైమ్స్ గురించి, పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించడం జరిగింది. పాఠశాలలోని ఉపాధ్యాయులు పిల్లలతో ఎలా వ్యవహరించాలి? అనే విషయాలు తెలియజేయడం జరిగింది. పిల్లలకు ఏవైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయుల ద్వారా గాని లేదా నేరుగా గాని తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. రాబోయే పదవ తరగతి పరీక్షలు దృష్టిలో పెట్టుకొని చక్కగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని తల్లిదండ్రులకు, పాఠశాలకు,తమ గ్రామానికి మంచి పేరు తేవాలని తెలియజేశారు. మండల స్థాయిలో మీ పాఠశాల నుంచి ఫస్ట్ మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి బహుమతి అందజేస్తానని తెలియజేశారు. మండల ఎంఈఓ లు రామకృష్ణయ్య మరియు విశ్వనాథరెడ్డి డిసెంబర్ 6వ తేదీ నుండి అమలు కాబోతున్న ఎస్ఎస్సి యాక్షన్ ప్లాన్ గురించి ఉపాధ్యాయులతో చర్చించడం జరిగింది. ఎండిఎం సక్రమంగా అమలు జరిగేటట్లు చూడాలని ప్రధానోపాధ్యాయుని కోరడం జరిగింది.


## వైసిపి నాయకులు ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం ఘనంగా జరగడమైనది



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం జరపడం ఘనంగా నిర్వహించడం జరిగిన%శీ%ది ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధులు గా అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే అలాగే పిఏసి నెంబర్ వై విశ్వేశ్వర్ రెడ్డి ఉరవకొండ ఇన్చార్జ్ మరియు మీసాల రంగన్న సిపి వీరన్న అలాగే వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధి పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

## డి.ఎం.హెచ్.వో డా. కె. వెంకటేశ్వరరావు



**రాజమహేంద్రవరం/తాళ్లపూడి, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్రంలోని కొద్ది జిల్లాల్లో "స్క్రబ్ టైఫస్" కేసులు నమోదవుతున్నప్పటికీ, ఈ వ్యాధి సుత్సుగాముషి అనే కీటకం కుడితేనే సోకుతుందని తెలిపారు. ఈ కీటకం కుట్టిన ప్రదేశంలో ఎర్రటి మచ్చ కనిపించడం, ముఖ్యంగా పొలాలు, తోటలు, గుబురు చెట్లు ఉన్న ప్రదేశాలకు వెళ్లే వారికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.పొడవైన చేతులు గల షర్టులు, ప్యాంట్లు వేసుకోవడం, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించడం ద్వారా కీటకం కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని సూచించారు. జ్వరం లేదా అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# మాలల ఆత్మీయ సమ్మేళనం ఐక్యతకు జంబులబండ వేదిక

**గుడిబండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 3:** మడకశిర నియోజకవర్గ మాల మహానాడు ఆధ్వర్యంలో గుడిబండ మండలం జంబులబండ గ్రామంలో మంగళవారం నాడు ఘనంగా మాలల ఆత్మీయ సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా మరియు శ్రీ సత్యసాయి జిల్లాల మాల మహానాడు అధ్యక్షులు శ్రీ సుగామంచి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీ చియ్యేడు రాము, అనంతపురం నగర అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం, టిడిపి ఎస్సీ సెల్, వివిధ మండలాల మాల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కళాకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఐదు మండలాలైన అమరాపురం, గుడిబండ, రోళ్ళ, అగళి, మడకశిరల నుండి మాల కుటుంబాల సభ్యులు పెద్ద ఎత్తున హాజరై సంఘీభావం ప్రకటించారు.సభలో 2013 నుండి కొనసాగుతున్న మడకశిర నియోజకవర్గ మాల మహానాడు పాత కమిటీకి జిల్లా స్థాయి నాయకత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ కమిటీ గతంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలను గుర్తు చేస్తూ, భవిష్యత్తులో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా మరింత చురుకుగా పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు.సంఘీభావ ప్రసంగాల్లో మాలల ఐక్యత, సామాజిక న్యాయం, విద్యా, ఉద్యోగ అవకాశాలపై చర్చ జరగగా, ఊరుముల కళాకారుల ప్రదర్శనలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# రహదారి,వంతెన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి తరలి రండి..



## మండల కన్వీనర్ శ్రీరాములు.

**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ బీ డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి ) :** బ్రహ్మసముద్రం మం డలం పరిధిలోని కన్నేపల్లి మరియు భూపసముద్రం గ్రామాల మధ్య తారు రహదారి మరి యు వంతెన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేతుల మీదుగా డిసెంబర్ 4 న గురువారం ప్రారంభించనున్నారు.ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు,పార్టీ కార్యకర్తలు,అధికారులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు విజ్ఞప్తి చేశారు.

# బి ఎన్ నాగరాజు ను పరామర్శించిన మాజీ ఎంపీ బుట్టా రేణుక



**ఎమ్మిగనూరు డిసెంబర్ 03(ప్రజా జ్యోతి):** పట్టణం రెండో వార్డ్‌లో నివసిస్తున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ బి.యన్ నాగరాజు గారిని, ఆయన అనారోగ్యంపై పరామర్శించేందుకు కర్నూలు మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక , సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ మరియు నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి సందర్శించారు.ప్రస్తుతం నాగరాజు గారు చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని రేణుకమ్మ ఆకాంక్షించారు.నాగరాజు గారు పార్టీ కోసం చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ, పూర్తిస్థాయి ఆరోగ్యంతో త్వరలోనే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని, ఎమ్మిగనూరు పట్టణ అభివృద్ధికి తన సేవ కొనసాగించాలని ఆమె సూచించారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా నిలుస్తామని రేణుకమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్,పట్టణ అధ్యక్షులు కామర్ది నాగేశప్ప, జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే శివకుమార్, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు మధుబాబు, 2వ వార్డ్ కౌన్సిలర్ గడిగే అంపమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, కరే రాము, పట్టణ కార్యదర్శులు గుర్వ మాభాషా, జెరుబండి రగువీర, 2వ వార్డు ఇంచార్జ్ చంద్ర, 3వ వార్డు ఇంచార్జ్ చేనేత మల్లీ, 31వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బసిరెడ్డి, బి.ఎన్. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద భరితంగా మారిన విద్యుత్ తీగలు కథనానికి స్పందన



**తాళ్లపూడి,డిసెంబర్ 3,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన ఉన్న ఏటిగట్టు ప్రదేశాన్ని కొంతమంది అక్రమంగా మట్టితో పూడ్చడం తో గట్టు ఎత్తు పెరిగి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం నుండి విద్యుత్ తీగలు భూమిని తాకేలా ప్రమాద భరితంగా మారిందని ప్రజాజ్యోతి దినపత్రికలో లో ప్రచురితమైన కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ జి .శ్రీనివాసరావు బుధవారం భూమిని తాకేలా ఉన్న విద్యుత్ తీగలను రైజింగ్ ఛానల్ వేసి విద్యుత్ తీగల యొక్క ఎత్తు పెంచినట్లు తెలిపారు.

# కాలాపురం నుంచి కట్టకిందపల్లి వరకు కోటి సంతకాల తో ప్రతిఘటన. గళం





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** ౨లికోటి సంతకాల కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలను అనుసరించి, గుంతకల్ మాజీ శాసనసభ్యులు %%. వెంకటరామిరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కత్రిమల చైన్నకేశవరెడ్డి సూచనలతో పామిడి మండలంలో జగనన్న ప్రైవేట్ మెడికల్ కాలేజీ ఏర్పాటు నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ఉద్యమం వేడెక్కింది. ఈ కార్యక్రమం కాలాపురం, దేవరపల్లి, ఖాదరపేట, అనుంపల్లి, కటికిందపల్లి గ్రామ పంచాయతీల్లో పెద్ద ఎత్తున నిర్వహించబడింది.గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సంతకాలు చేసి ప్రభుత్వ నిర్ణయంపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ప్రజల ఆశలు, సమస్యలు, వ్యతిరేక స్వరాలు సమగ్రంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలి పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డి, మండల కన్వీనర్ రామకృష్ణ నాయక్, వైస్ కన్వీనర్ నెహ రినాథ్ రెడ్డి, జిల్లా యువజన విభాగం కార్యదర్శి పామిడి సూరి పాల్గొన్నారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డి మాట్లాడుతూ"ప్రజల పలుకుబడే ప్రజాస్వామ్యానికి ఆయువు. గ్రామాలు ఏకంగా నిలబడి తమ అభిప్రాయం తెలియజేయడం అభినందనీయం. ప్రజల ఆందోళనను అధికార పక్షం పరిగణనలోకి తీసుకోవాలి" అని పేర్కొన్నారు.గ్రామస్థుల స్పం దనసర్పంచులు ఆదిశేషయ్య, నారాయణస్వామి, చంద్రశేఖర్ రెడ్డి, సూర్యనారాయణ, దామోదర్ రెడ్డి తదితరులు గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ"గ్రామాలకు గిరిజన, పేద ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ వైద్యసేవలు బలోపేతం చేయాలి. ప్రైవేట్ మెడికల్ కాలేజీ వల్ల స్థానిక ప్రజలపై ఆర్థిక భారమే పెరగొచ్చు. అందుకు ఈ వ్యతిరేక సంతకాల కార్యక్రమం" అని తెలిపారు.మండల నాయకులు చుక్కలూరి శివారెడ్డి, మండల వైస్ ఓబులేసు, దేవరపల్లి శ్రీనివాసులు, కటికిందపల్లి లక్ష్మన్న తదితరులు పాల్గొని ప్రజలతో కలిసి సంతకాలు చేశారు. గ్రామాల్లో కార్యక్రమం జరిగినంత సేపూ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### రచ్చబండ – ప్రజల అభిప్రాయాలకు వేదిక

ప్రతి గ్రామంలో నిర్వహించిన రచ్చబండ వేదికగా ప్రజలు తమ సమస్యలు, ఆందోళనలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన విషయాలను నాయకులకు తెలియజేశారు. విద్య, వైద్యసేవలు, రహదారులు, గ్రామీణ నీటి వనరులు వంటి అంశాలపై ప్రజలు తమ సమస్యలను వెల్లడించారు.రచ్చబండలో యువతరం, మహిళలు, వృద్ధులు సమానంగా పాల్గొనడం ప్రత్యేకత. ప్రజల మాట వినడం, వాటిని గమనించుకుంటూ తీసుకెళ్లడానికి నాయకులు హామీ ఇచ్చారు.

# కసాపురం గుడి డెవలప్మెంట్ మరియు భూమి పూజ కార్యక్రమం

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరులు


**గుంతకల్లు డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):** మండలం కసాపురం గ్రామంలో పెట్టుకుంటే ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధి మరియు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్య లు గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుంతకల్లు మండల టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నా రు. వీరికి ముందుగా కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాల యం అభివృద్ధి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వారి సోదరులు శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం కసాపురం గుడి అభివృద్ధి మరియు భూమి పూజ కార్యక్రమం పాల్గొనడం జరిగినది.ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కసాపురం దేవాలయం మరియు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన డం నేను చాలా అదృష్టంగా భావిస్తున్నాని,కసాపురం దేవాలయం అభివృద్ధి చేయ డంలో కూడా నా వంతు సహకరిస్తానని తెలియజేశారు. గుంతకల్లు నియోజకవర్గం లో కసాపురం గ్రామంలో శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారు వెలిశారు కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవాలయం ఒక పుణ్యక్షేత్రంగా ఉన్నది కావున ఇక్కడికి వచ్చే భక్తాదులందరు ఎటువం టి ఇబ్బంది పడకూడదని ఇక్కడికి వచ్చే భక్తాదులంద రకు సౌకర్యంగా ఉండాలని ఉద్దేశంతోనే కసాపురం దేవస్థానాన్ని





అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలియజేశా రు.ఈ కార్యక్రమంలో కసాపు రం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు కసాపురం గ్రామ స్తులు గుంతకల్లు మండలం మరియు పట్టణ కూటమి నాయకులు మరియు అను బంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# డ్రిప్ ఇరిగేషన్‌తో తక్కువ నీటితో అధిక దిగుబడి సాధ్యం







## వ్యవసాయం-టెక్నాలజీ అనుసంధానంతో రైతుల ఆదాయం పెంపు లక్ష్యం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**ఎమ్మిగనూరు డిసెంబర్ 03(ప్రజా జ్యోతి):** రైతుల ఆదాయం పెంపు, ఖర్చుల తగ్గింపు, భూమి సారవంతం పెంపు దిశగా ప్రకృతి వ్యవసాయం కీలక భూమిక పోషిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. బుధవారం తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల రైతు సేవా కేంద్రంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న సందర్భంగా ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వీక్షించి అనంతరం గ్రామ రైతులతో సంభాషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతోమాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పంటల ఆరోగ్యం, నేల ప్రాంతీయ జీవ వైవిధ్యాన్ని కాపాడుతుందని తెలిపారు. రసాయనాల వినియోగం తగ్గించే, నేలలో జీవ క్రియాశీలత పెంచే విధానాలను రైతులు అమలు చేస్తే అధిక దిగుబడి సహజంగానే వస్తుందని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వినియోగం గురించి మాట్లాడుతూ%ొ%తక్కువ నీటితో అత్యధిక లాభం పొందే మార్గం ఇదేనని, ముఖ్యంగా ఉల్లి, బొప్పాయి, చీనీ, ఉద్యాన పంటల తోటల వంటి పంటల్లో డ్రిప్ సాగు పద్ధతులు రైతులకు మంచి ఆదాయం అందిస్తున్నాయని తెలిపారు. వర్షపాతం అనిశ్చిత పరిస్థితుల్లో డ్రిప్ వ్యవసాయం రైతులకు రక్షణగా నిలుస్తుందని అన్నారు.సాయిల్ హెల్త్ కార్డులు, వాతావరణ సూచనలు, మొబైల్ యాప్స్, డ్రోన్ స్ప్రేయింగ్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులను వ్యవసాయంతో అనుసంధానించడం వల్ల ఖర్చులు తగ్గి, సమయానికి సరైన నిర్ణయాలు తీసుకోవడానికి వీలు పడుతుందని అన్నారు. రైతు సేవా కేంద్రాల విధి విధానాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, సబ్సిడీ పరికరాలు, పంటల ఇన్సూరెన్స్, మార్కెట్ లింకేజింగ్ వంటి అంశాలను రైతులకు వివరించి, వారి సమస్యలను పరిష్కరించడానికి సంబంధిత అధికారులకు సూచనలు తెలియజేశారు.జిల్లాలో ఏ పంట వేసినా శాస్త్రీయ పద్ధతులే పాటించాలని, సహజ వనరులను సంరక్షించే విధంగా వ్యవసాయం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి ఖాద్రీ, తహశీల్దార్ శేషఫణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే సురేంద్ర బాబు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుంది.

రైతన్నా మీకోసం మరో పదేళ్లపాటు చంద్రబాబు గారే ముఖ్యమంత్రి.

వర్కుల కోసం కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలతో క్వారీలకు అనుమతుల ఇస్తారు.

నాణ్యమైన రాయి ఎక్కడ ఉంటే అక్కడ ఎలాంటి ఇబ్బందులు లేని చోట మాత్రమే గనుల శాఖ వారు అనుమతులు ఇస్తారు.



**.కళ్యాణదుర్గం బీ డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి ) డివిజన్ ఇంఛార్జి శివశంకర్.** :నేడు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి రైతన్నా...మీకోసం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు. పాల్గొన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే సురేంద్ర బాబుకి టీడీపీ సీనియర్ నాయకులు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు అనంతరం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి,మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలబడి వారికి అవసరమైన వ్యవసాయ పరికరాలు కానీ ,డ్రిప్పు,స్పింక్లర్లు ,పైపు లువంటివి అన్ని సబ్సిడీ ద్వారా అందిస్తోందని,ఇప్పటికే రెండు విడతలు రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ నగదు జమ చేయడం జరిగిందని,ప్రతి రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని వారి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అరటి రైతులను కూడా ఆదుకుంటోందని తెలిపారు.నాణ్యమైన విత్తనాలు అందించే చిన్న పరిశ్రమ ఏర్పాటు చేయడానికి గ్రామానికి చెందిన తిమ్మక్క అనే మహిళా రైతుకు బ్యాంకు ద్వారా లోన్ ఇప్పిస్తామని,అందుకు నా వంతుగా 50 వేల రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారు.బీటీపీ ప్రాజెక్టు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తి చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని,వైసీపీ నాయకులు తిరిగి అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారని మరో పదేళ్ల పాటు చంద్రబాబు నాయుడు గారే ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో అధికారులు ఏ ఒక్కరు కూడా ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదు,కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అధికారుల్లో మార్పు వచ్చింది.ప్రతి అధికారి కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.గ్రామానికి రహదారి,గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు,డ్రైనేజి కాలువలు నిర్మిస్తామని,గ్రామంలో బోరుకు మోటారు లేకపోవడంతో తాగునీటికి ఇబ్బంది ఉందని గ్రామస్థులు చెప్పగా వారంలోగా మోటారు వేయించి నీటికి ఇబ్బంది లేకుండా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఇక కొందరు అవగాహన లేని వ్యక్తులు అనవసరపు,అసత్య ఆరోపణలు చేస్తున్నారు.ఎక్కడైనా సరే ఏవైనా పెద్ద ప్రాజెక్టులు,పెద్ద వర్కులు వచ్చినప్పుడు కంకర కోసం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఇక్కడ గనుల శాఖ వారు క్వారీల ఏర్పాటుకు అన్ని అనుమతులు ఇస్తారని తిరిగి వాటిని నడుపుకోవచ్చు అయినా ఎస్సార్సీ సంస్థ వర్కులు పూర్తయిన వెంటనే వాటిని తొలగిస్తారని,కానీ ఏమాత్రం అవగాహన లేని వారు ఏదో ఒకటి మాట్లాడుతున్నారు.ఇక వైన్ షాపుల గురించి మాట్లాడుతున్నారు.అందులో ఒక్క రూపాయి కూడా నాకు సంబంధం లేదు షాపు ఎవరైతే ఓనర్లు ఉన్నారో వారే నిర్వహించుకుంటున్నారు.అది తెలియకుండా మాట్లాడటం సరికాదని ఎమ్మెల్యే సురేంద్ర బాబు ప్రజలకు వివరించారు.

# అధికారులు సాధ్యమైనంత త్వరగా సమస్యలకు పరిష్కారం చూపండి.

వడ్డే ఓబన్న విగ్రహానికి 50 వేలు విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే అమిలినేని.

కమ్యూనిటీ భవనానికి సాధ్యమైనంత త్వరగా బిల్లు మంజూరు అయ్యేలా చూస్తాం.



**కళ్యాణదుర్గం బీ డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** నేడు శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు,మండల వివిధ శాఖల అధికారులతో కలసి ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించారు.గ్రామాల్లో ప్రజలకు అనేక సమస్యలు ఉన్నాయని వాటి కోసం ఎక్కడికక్కడ ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలు ఏర్పాటు చేసిన ప్రజల నుంచి అనేక వినతులు వస్తున్నాయని వాటిని సాధ్యమైనంత త్వరగా అధికారులు కూడా స్పందించి పరిష్కరించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.గ్రామంలో తాగునీటి సమస్య తీరుస్తామని,బస్సు సౌకర్యం కూడా కల్పిస్తామని సీసీ రోడ్లు,డ్రైజీలు నిర్మిసామని హామీ ఇచ్చారు.అనంతరం వడ్డే కాలనీ వరకు టీడీపీ సీనియర్ నాయకులు,స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నడుచుకుంటూ వెళ్లి కాలనీ వాసులు నిర్మించుకున్న కమ్యూనిటీ భవనం పూర్తయినా బిల్లు కాలేదని తెలుపగ ఎంపీడీఓ గారిని పిలిచి వెంటనే పెండింగ్ లో ఉన్న బిల్లును మంజూరు చేయాలని తెలిపారు.అనంతరం పక్కనే ఏర్పాటు చేస్తున్న ఓబన్న విగ్రహానికి ఎమ్మెల్యే గారు 50 వేల రూపాయలు విరాళం అక్కడే వడ్డెర సోదరులకు అందజేశారు.సమస్య అన్న ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే సురేంద్ర బాబు తెలిపారు.

# కొంచాడ గ్రామాన్ని సందర్శించిన పశువర్ధన శాఖ ఏ.డి రఘునాథ్

– కుక్కల దాడితో మృతి చెందిన గొర్రెల గురించి వివరాలు సేకరణ



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**పొందూరు మండలం కొంచాడ గ్రామాన్ని పశువర్ధన శాఖ ఏ.డి రఘునాథ్ బుధవారం నాడు సందర్శించారు. మంగళవారం నాడు గ్రామంలో జరిగిన కు క్కల దాడిలో 40 గొర్రె – మేకలు మృతి చెందాయి. దీంతో ఈ సంఘటనపై గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కురమాన రమణ ను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటనపై సమగ్ర వివరాలతో కూడిన నివేదికను ఇప్పటికే మండల ఎమ్మార్వో కు సమర్పించడం జరిగిందన్నారు. సంబంధిత రైతులకు న్యాయమైన పరిహారం అందే విధంగా ఈ నివేదికను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని విన్నవించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో తరుచుగా జరుగుతున్న కుక్కల దాడులను దృష్టిలో ఉంచుకుని మినీ గోకులం ఏర్పాటు కోసం ప్రత్యేక ప్రతిపాదనను సిద్ధం చేసి పంపించేందుకు ప్రక్రియ ప్రారంభించామన్నారు. రైతులకు అవసరమైన ఇతర సహాయం అందించే విషయానికి గానూ కూడా తగిన సమాచారం సమర్పించామన్నారు.

# తెలుగు యువత అధ్యక్షుడిగా దుంబారి శ్యామ్.



**అనంతగిరి మండలం. డిసెంబర్ 3. ప్రజాశక్తి న్యూస్ రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా .అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత అధ్యక్షుడిగా దుం బారి శ్యామ్ ను నియమించినట్లు అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దొర కొత్తూరు పంచాయతీ కేంద్రంలో కార్యకర్తలు .అభిమానులు .నాయకులసమక్షంలోప్రకటించారు. యువ నాయకుడుశ్యామ్ చిన్నప్పటినుండి పార్టీకి చేసిన సేవలను గుర్తించి మండల తెలుగు యువత అధ్యక్షుడిగా నిర్మించారు.

# దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం



**గూడూరు డిసెంబర్ 4 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):**ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక షాజిమంజిల్ నందురీహాబిలిటేషన్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ డిసబుల్డ్ (రెడ్) సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా గూడూరు శాసన సభ్యులు "శ్రీ పాశం సునీల్ కుమార్ గారు విచ్చేశారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగులకు బస్ పాస్ లు గుంజి శ్రీనివాసులు గారి దాతృత్వం తో ఉచితంగా అందజేయడం జరిగింది.అలా దివ్యాంగులకు క్రిడపోటీలు నిర్వహించి అదంకి లక్ష్మీ,%ా% నీతేష్, సతీష్ గార్ల దాతృత్వం తో బహుమతులు గారి చేతుల మీదుగా అందజేశారు. భోజనాలు సునీల్ రెడ్డి,ఉదయ్ కుమార్ గారి సహకారంతో ఏర్పాటు. చేయడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో బ్యాంకు ఆఫ్ బరోడా మేనేజర్ విజేష్ వల్దే, టీడీపీ నాయకులు బిల్లు చెంచురా మయ్య, రహీం,ఇశ్రాయేలు కుమార్ సభ్యులు వేముల సునీల్ గార్లు,మరియు సంస్థ సభ్యులు జానా సుధీర్,శ్రీధర్,రాజేష్,రామలింగం,శ్రీనివాసఆచారి,పల్లం వెంకటేశ్వర్లు,జమీర్ గార్లు పాల్గొనారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**డోన్ ప్రజా జ్యోతి :** ఎం ఆర్ సి లోగల భవిత కేంద్రము నందు బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించిచడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి ఏ.ప్రభాకర్ ఎం ఈ ఓ 1 వారి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ర్యాలీ అనంతరం మీటింగ్ ఏర్పటుచేయటం, దీనికి ఎం ఈ ఓ రఘునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన ప్రతి పిల్లవాడు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను పొందాలంటే పాఠశాల యందు తమ పేరుండాలనీ, లేనిచో నమోదు చేయించుకోవాలన్నారు. వీరిలో లోపం వున్నా ఏదో ఒక దానిలో ప్రతిభను కనబరుస్తారు కాబట్టి తల్లిదండ్రులైన మీరు శ్రమ అనుకోకుండా బడికి పంపుతూ, ప్రతి చిన్న విజయాన్ని ప్రోత్సహిస్తూ, వెన్నుదన్నుగా నిలవాలని తల్లిదండ్రులను కోరుకున్నారు. ఇదే సందర్భంలో డోన్ పాతపేట జిల్లాపరిషత్ పాఠశాల యందు 9వ తరగతి చదువుతున్న దివ్యాంగురాలైన బి.చందన డిస్కత్రో, షాట్ పూట్, 100 మీటర్ల పరుగు పందెం అనే మూడు విభాగాలలోనూ గెలిచి ప్రథమ స్థానం సాదించినందుకు అభినందించటమేగాక, తమవంతుగా రు1000/-లను బహుమతిగా ఇచ్చి సత్కరించారు.అలాగే చాలామంది దివ్యాంగులైన పిల్లలు మెరుగైన విద్య అభ్యసిస్తున్నారనీ, మరికొందరు ఉద్యోగాలను సాధించి మంచి ఉన్నత స్థాయిలలో వున్నారని ఉదహరించారు. వారందరినీ స్ఫూర్తిగా తీసుకొని దివ్యాంగులైన మీరుకూడా చదువు, ఆటల పోటీలు అన్ని రంగాలలో రానించాలని ఆశిస్తున్నానన్నారు. మరియు రఘు నాయక్ కూడా పిల్లల తల్లిదండ్రులను ఉద్దశించి మాట్లాడుతూ దేవుడిచ్చిన ఈ దివ్యాంగులైన పిల్లల పట్ల ఎక్కువ ప్రేమ చూపి మంచిగా ప్రోత్సాహాన్నిస్తూ, చదువులో వీరి అభ్యున్నతికి కృషిచేయాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు మధుబాబు, రాణి, ఐ ఈ డి ఎస్ ఎస్ మునిరాజు మరియు పి టీ ఐ లు సరస్వతి, పుష్పలత, విద్యార్థులు-వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని చూసి స్పందించిన పి టీ ఐ సరస్వతి భవిత కేంద్రానికి రు1000/-లను విరాలంగా అందించారు.

# గొర్రెల కాపరి కుటుంబానికి ఆర్థిక చేయూత

– ఆర్థిక సహాయం అందజేసిన జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం కొంచాడ గ్రామంలో కురమాన రమణ అనే వ్యక్తికి చెందిన 42 గొర్రెలు మంగళవారం నాడు పిచ్చి కుక్కలు దాడి చేయడంతో మృతి చెందాయి. దీంతో గొర్రెల పంపకమే జీవనాధారంగా పెట్టుకున్న కురమాన రమణ కన్నీరు మున్నీరు అయ్యారు. ఈ విషయం తెలిసిన జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ఆ కుటుంబాన్ని కలిసి వారిని పరామర్శించారు. కొంత ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి ప్రభుత్వం తరపున ఉండవలసిన ప్రతీ ఒక్కటి అందిస్తామని చంద్రమోహన్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు , చిట్టి భాస్కర్ ,జగదీశ్ , జిల్లా యాద సంఘం అధ్యక్షులు శంకర్ , జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు గార బాబూరావు , కొంచాడ సిమ్మి నాయుడు , శివ , రాము , బాలు , రమణ , సురేష్ , జనసేన కార్యకర్తలు , కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



**డోన్ ప్రజా జ్యోతి :** గౌరవనీయులు మెప్మా ఎండీ మరియు నంద్యాల జిల్లా పీడీ వెంకట్ దాస్ వారి ఆదేశాల మేరకు, బుధవారం డోన్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వారి ఆధ్వర్యంలో, డోన్ మున్సిపల్ పరిధిలోని మెప్మా ఎస్ ఎచ్ జి సంబంధించి విభిన్న ప్రతిభావంతులను సత్కరించి, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూదివ్యాంగులు ఉన్నప్పటికీ అనేక సవాళ్లు, అడ్డంకులను అధిగమిస్తూ జీవితాన్ని జయిస్తున్న దివ్యాంగులు అందరికీ స్ఫూర్తి అని, అలాంటి వారిని మనమూ ఆదరించి, గౌరవించి, ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, మెప్మా టీ ఎం సి సుజాత,సి ఓ సువర్ణ మరియు సంబంధిత ఆర్ పిలు,ఎస్ ఎచ్ జి సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం




**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండల కేంద్రంలో భవిత పాఠశాల ఆవరణ ంలో మండల విద్యాశాఖ అధికారులు వాగ్దేవి , పట్నాన రాజారావు ఆధ్వర్యంలో ప్రపంచ ది వ్యాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవయవ లోపా న్ని మరచి , స్వశక్తితో గర్వంగా జీవించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు.అన్ని రం గాల్లో నేడు దివ్యాంగులు ముందంజలో ఉన్నారని వారికి ప్రోత్సాహం అందించాల్సిన బాధ్య త అందరి పైన ఉందన్నారు. అనంతరం దివ్యాంగుల పిల్లలందరికీ బహుమతులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఏం.పి.పి.ఎస్ హెచ్ .ఎం రాజేష్ , ఐ.ఈ.డి లక్ష్మణ రావు , సహిత విద్యా ఉపాద్యాయులు , ఎమ్మార్సీ సిబ్బంది , విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సురేంద్ర బాబుని మర్యాద పూర్వకంగా కలిసిన కళ్యాణదుర్గం మండల రూరల్ సీఐ.గణేష్.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం మండల సీఐగా బాధ్యతలు చేపట్టిన గణేష్ నేడు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా పనిచేయాలని సీఐకి సూచించారు.

# రైతన్నా మీ కోసం కార్యక్రమంలో మన్నె సుబ్బారెడ్డి



**డోన్ ప్రజాజ్యోతి :** ఆదోని నియోజకవర్గం, దొడ్డనగేరి గ్రామంలో నిర్వహించిన రైతన్నా! మీ కోసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదోని నియోజకవర్గ అబ్జర్వర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ... రైతును రాజును చేసేందుకు, కూటమి ప్రభుత్వం 1.నీటి భద్రత, 2.డిమాండ్ ఆధారిత పంటలు, 3.అగ్రిటెక్, 4.ఫుడ్ ప్రాసెసింగ్, 5.ప్రభుత్వం నుంచి మద్దతు వంటి ఐదు విధానాలతో కూటమి ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. అంతే కాకుండా రాష్ట్రం అభివృద్ధి కోసం పాడి రైతులకు అండగా నిలుస్తుందని. సంపద సృష్టి జరగడానికి పెద్ద ఎత్తున పెట్టుబడును ఆకర్షించడం జరుగుతుందని. సూపర్ సిక్స్ హామిల్లో భాగంగా ప్రతి హామీని అమల్లోకి తెచ్చి సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఉమాపతి నాయుడు, రాష్ట్ర కురువ కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రైతులు, అగ్రికల్చర్ అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# వైసీపీని వీడి టీడీపీలో చేరిన 20 కుటుంబాల సభ్యులు



**ఆళ్లగడ్డ డిసెంబర్ 03 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే క్యాంపు కారా ్యలయంలో రుద్రవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన ఆకుల నాగరాజు, చికిరి చిన్న వెంకటన్న మాజీ సర్పంచ్, మంగలి సుబ్బా నరసింహులు, నేరళ్ల వెంకటేష్,శివ కుమార్, చిపిరి నరసింహుడు పాటు 20 కుటుంబాలు వైసీపీ ని వీడి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి , ప్రజల అభివృద్ధే లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు ప్రజలను ఆకర్షిస్తు న్నాయని పేర్కొన్నారు. వైసిపి అవినీతి పాలనతో విసిగిపోయిన అనేక మంది నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీకి చెందిన రుద్రవరం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి చేరిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పార్టీ జిల్లా ఎస్టీ సెల్ కన్వీనర్ భీమవరపు గంగులు.

అరకు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ దొర. అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు సమక్షంలో 200. మంది వైయస్సార్ పార్టీ కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీలోకి చేరిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పార్టీ జిల్లా ఎస్టీ సెల్ కన్వీనర్ భీమవరపు గంగులు.



**అనంతగిరి మండలం. డిసెంబర్ 3. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. :** తెలుగుదేశం పార్టీలో చేరికలుప్రారంభమయ్యాయి కొంతకాలంగా మండలములో మండల కమిటీ ఎన్నికలు నిర్వహించకపోవడం వంటి కారణాల వలన నాయకులు కార్యకర్తలు మౌనంగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడినప్పటికీ పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకుల ఆవేదనను గుర్తించిన పార్టీ అధిష్టానం ఎటుకెళ్ళకు మండల కమిటీ ఎన్నికలు నిర్వహించి మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఎప్పుడైతే మండల కమిటీ ఏర్పాటు అయిందో అప్పటినుండి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్సాహంతో ఉన్నారని సంగతి తేటతెలమైంది. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. కొత్తూరు గ్రామపంచాయతీ శివలింగపురం గ్రామానికి చెందిన భీమవరపు గంగులు వైయస్సార్ పార్టీలో జిల్లా వైయస్సార్ పార్టీ ఎస్టీ సెల్ కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు .అయితే ఇటీవల కాలంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పరిపాలన. అభివృద్ధి నియోజకవర్గ ఇన్చార్జి దొర. పార్టీఅధ్యక్షుడు సుబ్బారావుల సేవలనుగమనించి పార్టీలో చేరిసేవచేయాలనేభావనతో నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారునాయకుడు గంగులుమాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలకు ఆకర్షితుడునై పార్టీలో చేరానని పార్టీ ఏ బాధ్యతలు అప్పగించిన స్వీకరించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గం పరిశీలకు లుశివరామకృష్ణ. అరకుతెలుగుదేశం పార్టీఇంచార్జ్ దొర.మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. అరకు వ్యాలీమండల పార్టీ మాజీ అధ్యక్షుడు శెట్టి బాబురావు. అనంతగిరి మండల పార్టీ ఎస్టీ సెల్అధ్యక్షుడు శంకర్రావు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు భీమరాజు.మండలక్లస్టర్ ఇంచార్జ్ పాంగిబాబి. పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు.




**పోడూరు, డిసెంబర్ 3,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఏఎస్ఎన్ఎం గవర్న మెంట్ కళాశాల - ఎన్ ఎస్ ఎస్ యూనిట్ %ప్రత్యేక శిబిరం - ఏడవ రోజు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఏఎస్ఎన్ఎన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 7-రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం ఏడవ రోజు కార్యక్రమాలు అడవి పాలెం ఎంపీపీ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ-విద్యార్థుల కోసం సాంస్కృతిక పోటీలు ఏర్పాటు చేయగా, పిల్లలు పాట, నృత్యం, కథా విన్యాసం, వక్తృత్వం వంటి విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. మధ్యాహ్నం నిర్వహించిన ముగింపు సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభాభివృద్ధికి, వ్యక్తిత్వ వికాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామాల్లో సేవాభావంతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న తీరు ప్రశంసనీయం అని అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడవి పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుచెరుకూరి అంజిబాబు విచ్చేసి విద్యార్థులను, వాలంటీర్లను ప్రోత్సహించారు. గ్రామ స్థాయి అభివృద్ధిలో ఎన్ ఎస్ ఎస్ శ్రామిక సేవల ప్రాధాన్యతను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వివిధ సాంస్కృతిక పోటీలలో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ కె భద్రాచలం,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎం రామకృష్ణ,డాక్టర్ వి విజయలక్ష్మి,తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూసి వెంకటస్వామి , డాక్టర్ ఎం రామకృష్ణ,డాక్టర్ వి విజయలక్ష్మి,ఎన్ఎస్ఎస్ కమిటీ మెంబర్లు, వాలంటీర్లు, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# పోలీసులకు ఒక న్యాయం సామాన్య ప్రజలకు ఒక న్యాయమా:

ప్రజా ఉద్యమ నేత సాకే గోవింద్”’

గౌరవనీయులైన పామిడి పోలీసు వారికి చిన్న విన్నపం...



అనంతపురం జిల్లా పామిడి మండలం గజరాంపల్లి గ్రామానికి చెందిన నల్లబోతుల కృష్ణంరాజు మరియు రమావత్ గోవింద నాయక్ పుట్టపర్తి ఎస్పీ ఆఫీసులో ఏ ఆర్ కానిస్టేబుల్ గా వర్క్ చేస్తున్నారు కొన్ని సంవత్సరాల కిందట ఇద్దరూ కలిసి బిజినెస్ స్టార్ట్ చేసి నష్టపోయారు నష్టంలో సగభాగం కాకోకుండా విషపూరితమైన భయ ప్రాంతాలకు గురిచేసి రౌడీలతో బెదిరించి పెట్రోల్ బంకు లైసెన్సు మరియు టు వీలర్ ఒక ఎకరా 50 సెంట్లు స్థలము 7 లక్షల వరకు అప్పుగా ఇచ్చి పార్ట్నర్ గా ఉంటానని చెప్పి లాభాల్ని అర్థిస్తూ ఫోన్ పే ద్వారా నాలుగు లక్షల రూపాయలు వేయడం జరిగింది మరియు కొంత అమౌంటు బై కాష్ ఇవ్వడం జరిగింది ఏమి ఇవ్వలేదని చెప్పి ఒక పోలీసు అని నన్ను చాలా వరకు రౌడీలతో బెదిరించి నా భూమి కొంటానని చెప్పి డబ్బులు తీసుకుని వచ్చి రిజిస్టర్ ఆఫీస్ దగ్గర మాయమాటలు చెప్పి రిజిస్టర్ చేసుకుని డబ్బులు ఇవ్వకుండా వెళ్ళిపోయాడు ఈ యొక్క సమస్యని గత కొన్ని రోజులుగా జిల్లాలో ఉన్నటువంటి డిఐజి ఆఫీస్ ఎస్పీ ఆఫీస్ మరియు స్థానిక పోలీస్ స్టేషన్ తిరగని రోజంటూ లేదు ఎన్నిసార్లు అర్జీ ఇచ్చినా పోలీసుల న్యాయం చేయలేదు పోలీసులు తప్పు చేస్తే వాళ్లకు స్టేషన్లో కేసులు ఉండవా సామాన్య ప్రజలు తప్పులు చేస్తే కేసులు ఉంటాయి దీనిపైన సమగ్ర విచారణ చేసి ఆ యొక్క పోలీసు బాధ్యతలు నుంచి తప్పించి ఎంక్వయిరీ చేయాల్సిందిగా మరియు కేసు నమోదు చేయవలసిందిగా మేము ప్రజా ఉద్యమాల ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరుగుతుంది కేసు కట్టని యెడల పామిడి అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ గారికి వినతి పత్రం మరియు రాస్తారోక నిర్వహించడం జరుగుతుంది ప్రజా ఉద్యమ అభినందనలతో మీ సాకే గోవింద్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోద్రన్ కమిటీ మెంబర్ గుంటకల్ డివిజన్ అనంతపురం

# “శివాలయ భూముల విషయంలో రాజీ పడం” కాకాణి”

**సర్వేపల్లి డిసెంబర్ 4 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** సర్వేపల్లి నియోజకవర్గం, టి.పి.గూడూరు మండలం చిన్న చెరుకూరు, మనుబోలు మండలం, మడమనూరు గ్రామాలలో పర్యటించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా??కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు.సోమిరెడ్డి అమ్మేసిన కాకుటూరు శివాలయ భూముల విషయంలో నిజాలు నిగ్గ తేలాల్సిందే!సోమిరెడ్డి మా నోర్లు మూయించడానికి కేసులతో భయపిస్తే, భయపడే వాళ్లం కాదు.మాపై ఎన్ని కేసులు పెట్టుకున్నా, జైళ్లకు పంపినా, సోమిరెడ్డి అమ్ముకున్న శివాలయ భూములు తిరిగి అప్పగించే వరకు మా పోరాటం కొనసాగిస్తాం.పసుపులేటి రవీంద్రబాబు పెద్దకర్మకు హాజరై, వేమారెడ్డి వెంకటసుబ్బారెడ్డికి నివాళులర్పించిన కాకాణి

కాకాణి మాట్లాడుతూసర్వేపల్లిలో అవినీతి తప్ప, అభివృద్ధి ఊసే కనిపించడం లేదు.దేవుడైతే ఎవ్వరికీ చెప్పుకోలేడని సోమిరెడ్డి దర్జాగా శివాలయ భూములను అమ్ముకున్నాడు. సోమిరెడ్డి పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయడం కాదు!, శివాలయ భూమిలో సిమెంటు రోడ్డు వేసిన యజమానుల దగ్గర నుండి తాను డబ్బులు వసూలు చేయలేదని శివుడి ముందు ప్రమాణానికి సిద్ధమా!. సోమిరెడ్డి తాబేదారులు ఒక్క సెంటు దేవుని పొలంలో సిమెంట్ రోడ్డు వేశారని చెబుతుంటే, సోమిరెడ్డి మాత్రం 16 సెంట్లు అని చెబుతున్నాడు.కోర్టు అనుమతి లేకుండా, వేలం నిర్వహించకుండా, దేవుడి భూమిని ఇష్టారాజ్యంగా అమ్మేయడానికి సోమిరెడ్డికి హక్కు ఎవరిచ్చారు!సర్వేపల్లి ప్రజలు సేవ చేస్తాడని ఓట్లు వేస్తే, సర్వేపల్లి ప్రజల సొత్తు కాజేయడంతో పాటు, దేవుడి సొత్తుపై కూడా కన్ను వేయడం దారుణం.రెవిన్యూ అధికారులు, దేవదాయ శాఖ అధికారులు మిన్నకున్నా, సోమిరెడ్డికి డబ్బులు ముట్టాయి కాబట్టే, శివాలయ భూముల తప్పుడు లెక్కలు చెబుతూ, తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడు. సోమిరెడ్డికి నీతి, నిజాయితీ ఉంటే శివుని ఎదుట ప్రమాణం చెయ్యాలి, లేదంటే శివాలయ భూమిలో రోడ్డు నిర్మించిన లేఔట్ యజమానుల దగ్గర వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించి, శివా లయ భూములను తిరిగి అప్పగించేంతవరకు మా పోరా టం కొనసాగిస్తాం. సోమిరెడ్డి బ్రతుకంతా అవినీతి మయమ ని సర్వేపల్లి ప్రజలు కథలు, కథలుగా చెప్పుకుం టున్నా, సోమిరెడ్డికి సిగ్గు రావడం లేదు-. సోమిరెడ్డికి నీతి,జాతి, సిగ్గు, శరం ఉంటే తాను రాజకీయాల్లో ఎన్నడూ అవినీతికి పాల్ప డలేదని కాణ పాకం వినాయకుని ఎదుట ప్రమాణం చెయ్య మంటే, తోకముడిచి పారిపోతున్నాడు. సోమిరెడ్డి శరీరంలో ప్రవహించే అవినీతి రక్తానికి వైద్యులు చికిత్స చేయలేక పోయినా, సర్వేపల్లి ప్రజలు త్వరలోనే సోమిరెడ్డి అవినీతిని కరగదీస్తారు. నిద్రలేచినప్పటి నుండి సోమిరెడ్డి బ్రతుకంతా ఇతరుల ఆస్తులు కాజేయడానికి, ప్రజల సంపద కొట్టేయడానికి తప్ప, ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదు. సోమిరెడ్డి లాంటి నీచమైన బ్రతుకు బ్రతకడం కన్న చావడం మేలు. సోమిరెడ్డికి దమ్ము, ధైర్యముంటే ఇరిగేషన్ శాఖలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిదంటున్న అవినీతిపైన, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇరిగేషన్ శాఖలో జరిగిన అవినీతిపైన సిబిఐ విచారణ జరిపించేందుకు సిద్ధమా! సోమిరెడ్డికి ఎప్పుడూ చింతామణి నాటకం సన్నివేశాలు గుర్తుకు వస్తూ ఉంటాయి. అందుకే చింతామణి అని కలువరిస్తున్నాడు. సోమిరెడ్డిని తప్ప, సోమిరెడ్డి కుటుంబాన్ని గురించి మాట్లాడాలంటే, నాకు సంస్కారం అడ్డు వస్తుంది. సోమిరెడ్డి కుటుంబం గురించి నేను మాట్లాడటం మొదలెడితే, సోమిరెడ్డి కుటుంబం గురించి ప్రజలకు తెలిస్తే, సోమిరెడ్డితో పాటు అందరిని ఛీ కొట్టడం ఖాయం. తీవ్ర వర్షాలు, వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి ఫిర్యాదులు ఇవ్వడానికి సోమిరెడ్డికి సిగ్గుండాలి.రైతులకు యూరియా దొరకక నానా అవస్థలు పడుతూ, యూరియా ఇప్పించమని సోమిరెడ్డి దగ్గరకు వెళ్లితే రైతులను నోటికొచ్చినట్లు దూషిస్తున్న సోమిరెడ్డికి త్వరలోనే రైతులు గుణపాఠం చెబుతారు. మొంథా తుఫానులో నష్టపోయిన చేనేత కుటుంబాలను ఆదుకోకుండా, సోమిరెడ్డి చేనేతలకు ద్రోహం చేశాడు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు, వరదల వల్ల ప్రజలు, రైతులు తీవ్ర అష్టకష్టాలు పడుతుంటే, సోమిరెడ్డి మాత్రం అధికారం మైకంలో మునిగి తేలుతున్నాడు. సోమిరెడ్డి అవినీతిని ఎండగట్టడంతో పాటు, నా కుటుంబసభ్యుల్లాంటి సర్వేపల్లి ప్రజలకు ఎల్లవేళలా నా సంపూర్ణ సహకారం అందిస్తా.




# నెల్లూరు నగరం పరిధిలో ఎన్‌హెచ్-16పై ఎన్‌టీఆర్ నగర్ వద్ద ఫ్లైఓవర్ మంజూరు చేయండి

- జాతీయ రహదారి -16 ఎన్‌టీఆర్ నగర్ నుంచి భారీ సంఖ్యలో వాహనాలు, పాదచారుల రాకపోకలు
- ఇక్కడ ప్రమాదాలతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు.
- అనేక మంది శాశ్వతంగా దివ్యాంగులుగా మారారు
- స్థానికంగా ఫ్లైఓవర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం చాలా ఉంది.
- NHAI ఛైర్మెన్ సంతోష్ కుమార్ యాదవ్ కు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వినతి
- సానుకూలంగా స్పందించిన ఛైర్మన్, నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని స్పష్టీకరణ

**నెల్లూరు డిసెంబర్ 4 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి ):**-నెల్లూరు నగరం పరిధిలో జాతీయ రహదారి-16పై ఎన్‌టీఆర్ నగర్ ఫ్లై ఓవర్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత చాలా ఉందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఛైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్‌ను ఢిల్లీలోని ఆయన ఛాంబర్‌లో కలుసుకుని ఫ్లై ఓవర్ అంశాలపై చర్చించారు. శ్రీ వేణుగోపాల స్వామి డిగ్రీ కళాశాల/%చీ=% నగర్ సమీపంలో, %చీఎ%- 16 పై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని వివరించారు.నెల్లూరు నగరం నుండి భారీ ట్రాఫిక్‌ను మళ్లించడానికి %చీనా×% అధికారులు మొదట బైపాస్ రోడ్డును అభివృద్ధి చేశారని, అయితే, నగరం వేగంగా విస్తరిస్తూ.. %చీఎ%-16 యొక్క బైపాస్ రోడ్డు ఇప్పుడు నగరంలోని కొత్తగా అభివృద్ధి చెందుతున్న %చీ=% నగర్, చెరుకు తోట, పద్మావతి గ్రీన్ సిటీ, నిర్మల లేఅవుట్, వేప దొరువు ప్రాంతాలు భాగమయ్యాయన్నారు. దీని ఫలితంగా నాలుగు లేన్లుగా ఉన్న ఈ జాతీయ రహదారి-16కు ఇరువైపులా రోజంతా భారీ సంఖ్యలో పాదచారులు మరియు వాహనాల రాకపోకలు జరుగుతున్నాయని చెప్పారు.వాహన రాకపోకలు పెరగడం వల్ల శ్రీ వేణుగోపాల స్వామి డిగ్రీ కళాశాల/ ఎన్టీఆర్ నగర్ సమీపంలో ట్రాఫిక్ వల్ల చాలా ప్రమాదాలకు కారణమవుతోందని, గత కొన్ని సంవత్సరాలుగా, ఈ ప్రదేశంలో అనేక రోడ్డు ప్రమాదాలు సంభవించాయన్నారు. దీని ఫలితంగా అనేక మంది ప్రాణాలు కోల్పోగా.. చాలామంది శాశ్వత వైకల్యాలు, తీవ్ర గాయాల పాలయ్యారని వివరించారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, జంక్షన్ వద్ద సురక్షిత ప్రయాణానికి రోడ్ ఓవర్ బ్రిడ్జి/ ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సంతోష్ కుమార్ యాదవ్... ఎన్టిఆర్ నగర్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణానికి కృషి చేస్తామని, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న టిడిపి యువ నాయకులు ఎస్ రాజీవ్ కృష్ణ



**తాళ్లపూడి, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో వేంచేసి ఉన్న అభయాంజనేయ స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి యువ నాయకులు ఎస్ రాజీవ్ కృష్ణ ఆయనతో పాటు ఆంజనేయ స్వామి మాలదరించిన మండల టిడిపి సీనియర్ నాయకులు అల్లూరి విక్రమాదిత్య, తాళ్లపూడి టిడిపి నాయకులు నక్కా చిట్టిబాబు, నామన బుజ్జి,జనసేన నాయకులు పుప్పాల సత్యనారాయణ,ఆర్ ఆర్ హాస్పిటల్ అధినేత రవికుమార్ రెడ్డి, చాగల్లు టిడిపి నాయకులు గారపాటి శ్రీనివాస్,ఆలయ కమిటీ ఛైర్మన్ సొలస విశ్వనాథం, ఆలయ కమిటీ సభ్యులు సొలస గాంధీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# పి ఫోర్ ను ఆదర్శంగా తీసుకుని ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలువురికి ఆర్థిక సహాయం



**తాళ్లపూడి, డిసెంబర్ 3 ,ప్రజాజ్యోతి న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన %జూ%4 లో భాగంగా,ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, దైవ సేవకులు బిషప్ డా.విలియమ్స్ మరియు వారి కుమారుడు మనష్షే బాబు బుధవారం నాడు ప్రజాసేవకే సుడిగాలి పర్యటన చేసి, తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలువురికి సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం క్రిస్టియన్ పేటలో, అగ్ని ప్రమాదంలో ఆటో కాలిపోయిన బాధితుడికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. గోపాలపురం నియోజకవర్గం వాదాలగుంట గ్రామంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మల్లిపూడి దుర్గారావు కి మందులు ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలు వారి చారిటబుల్ ట్రస్ట్ నుంచి అందించారు. అదే విధంగా పోలవరం నియోజకవర్గంలో కొయ్యలగూడెం మండలం, అచ్చియపాలెంలో ఒక నిరుపేద గిరిజన కుటుంబానికి నివసించడానికి ఇంటి నిర్మాణాన్ని వారి ట్రస్ట్ ద్వారా చేపట్టారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం: కలెక్టర్ విన్నపం

## సేంద్రియ వ్యవసాయమే రైతుకు శ్రేయస్సు

**బాపట్ల డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జై పంగులూరు మండలం,చందలూరు గ్రామంలో జరిగిన రైతన్న మీ కోసం - వర్క్‌షాప్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, సేంద్రియ వ్యవసాయం విస్తరణపై సమగ్రమైన సందేశాన్ని అందించారు. రామాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అధిక మోతాదులో రసాయన, పురుగుమందులు వినియోగించడం వల్ల భూసారం తగ్గి, దిగుబడి క్షీణిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. భూసార పరీక్షలు చేయించుకుని ఆ భూమికి తగిన ఎరువులనే వాడితే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధ్యమవుతుందని తెలిపారు. రైతులు పంట మార్పిడిని అవలంబించాల్సిన అవసరాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. క్రిమిసంహారక మందులతో పండించే పంటల వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. సేంద్రియ పద్ధతిలో పండించిన ఆహారంలో నాణ్యత, రుచి, పోషకాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా చందలూరు గ్రామానికి చెందిన రైతు నరేంద్ర, అడవి పాలెం గ్రామం నుండి డివి సుబ్బారావు తమ సేంద్రియ వ్యవసాయ అనుభవాలను రైతులతో పంచుకోవడం విశేషం. జీవవైవిధ్యం, బీజామృతం, పురుగు మందులకు ప్రత్యామ్నాయాలపై వారు పలు పద్ధతులను వివరించారు. రైతుల సమస్యలపై అగ్రికల్చర్ కళాశాల శాస్త్రవేత్తలు చేసిన సూచనలను శ్రద్ధగా విన్న కలెక్టర్, తెగుళ్ళ%-%వ్యాధుల నివారణపై రైతులకు నేరుగా ఫోన్ ద్వారా సలహాలు ఇవ్వడానికి శాస్త్రవేత్తల ఫోన్ నంబర్లను ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రైతన్న మీ కోసం కార్యక్రమం రైతు కేంద్రితమైన అతి పెద్ద సంస్కరణలలో ఒకటని కలెక్టర్ కొనియాడారు.




నీటి భద్రత, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ మొదలైన ఐదు కీలక రంగాల్లో రైతులకు కొత్త అవకాశాలు సిద్ధమవుతున్నాయని వివరించారు. జిలాల్లోని ప్రతి మండలం నుండి సేంద్రియ పద్ధతిలో అధిక దిగుబడి సాధించిన రైతుల విజయగాథలను సేకరించి ముఖ్యమంత్రికి పంపేందుకు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. బాపట్ల జిల్లా అధికారులందరూ ప్రజల మధ్యే ఉండి పనిచేయాలని ఆయన సూచించారు. కలెక్టర్ బాపట్ల సోషల్ మీడియా చానెల్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పథకాలు, సూచనలు ప్రజలకు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సుదర్శన్ రాజు, మండల అధికారులు అనంతరాజు, సింగారావు, సుబ్బారెడ్డి, స్వరూపారాణి, ఉద్యానవన అధికారి దీప్తి తదితరులు పాల్గొన్నారు. సంప్రదించవలసిన నంబర్లు డాక్టర్ శ్రీనివాసరావు -970489648 డాక్టర్ బిందుమాధవి -8985622133 ఈ నంబర్లకు ఫోన్ చేసి సలహాలు పొందవచ్చు అని కలెక్టర్ తెలియజేశారు

# సుపరిపాలనే ధ్యేయంగా ఈ నెలలో పెద్దఎత్తున ప్రభుత్వ కార్యక్రమాలు

**రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**అన్నదాతలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా రైతన్నా మీకోసం**

**ఈనెల 4న (నేడు) జిల్లావ్యాప్తంగా డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు ప్రారంభం**

**డిడివో కార్యాలయాలతో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు**

**ఈనెల 5న జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో మెగా పేటిఎం**

**జిల్లాల పునర్విభజన అభ్యంతరాలను సీఎం దృష్టికి తీసుకెళ్తాం**

**రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమ్మిళతం చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈనెలలో పెద్దఎత్తున ప్రభుత్వ కార్యక్రమాలు చేపడుతున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.**

**డిసెంబర్ 4 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** బుధవారం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పలు ప్రభుత్వ కార్యక్రమాలపై ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు చెప్పారు. ఈనెల 3వ తేదీ నుంచి రైతన్నా..మీకోసం, ఈనెల 4న అన్ని నియోజకవర్గాల్లో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ప్రారం భోత్సవం, ఈనెల 5న మెగా పేటిఎం కార్యక్రమాలను పండుగవాతావరణంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రైతులకు ప్రభుత్వం తోడుగా ఉంటుందనే భరోసా కల్పించేందుకు రైతన్నా...మీ కోసంరైతులకు ఇటీవల అన్నదాత సుఖీభవ. .పిఎం కిసాన్ నిధులను జమచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రైతాంగానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా వుంటుందని భరోసా కల్పించేందుకు రైతన్నా ...మీకోసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ఈనెల 3న రైతన్నా ...మీకోసం కార్యక్రమంలో ముఖ్యమంత్రి తూర్పు గోదావరి జిల్లాలో పాల్గొన్నారని చెప్పారు. మన జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున త్వరలోనే అన్ని గ్రామాల్లోని రైతు సేవాకేంద్రాల్లో పెద్దఎత్తున రైతన్నా మీకోసం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. రైతులకు ఈ ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అందిస్తూ, వారికి అన్నివిధాల ప్రభుత్వం అండగా వుందని చెప్పడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా మంత్రి చెప్పారు.



**ఈనెల 4న పండుగ వాతావరణంలో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ప్రారంభోత్సవం**

గ్రామీణ పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేసి ప్రజలకు పాలనను మరింత సులభతరం చేయడం, పంచాయతీరాజ్ వ్యవస్థను పర్యవేక్షించే పటిష్టమైన పరిపాలన విధానాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డివిజన్ కేంద్రాల్లో డివిజనల్ అభివృద్ధి కార్యాలయాలను ప్రభుత్వం ప్రారంభిస్తుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ఈనెల 4న చిత్తూరుజిల్లాలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ డిడివో కార్యాలయాన్ని ప్రారంభిస్తుండగా, వర్చువల్‌గా జరిగే కార్యక్రమాల్లో స్థానికంగా మంత్రులు, ఎమ్మెల్యే పాల్గొంటారని చెప్పారు. ఆత్మకూరులో డిడివో కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాను పాల్గొంటున ట్లు మంత్రి వెల్లడించారు. నెల్లూరులో మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యాలయాల ద్వారా గ్రామీణ వ్యవస్థ బలోపేతంతో పాటు గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం కానుందని ఆయన చెప్పారు.

**ఈనెల 5న మెగా పేటిఎం**

ఈనెల 5న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో మెగా పేటిఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) నిర్వహణకు రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలు జారీచేశారని, ఆ మేరకు జిల్లావ్యాప్తంగా మెగా పేటిఎం కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గం చేజర్లలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగే కార్యక్రమంలో తాను పాల్గొంటానని, ఆయా నియోజవర్గాల్లో ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని మంత్రి చెప్పారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుల మధ్య ఒక ఆహ్లాదకరమైన వాతావరణం కోసం, విద్యార్థుల ప్రతిభాపాఠవాలు మెరుగుపరిచేందుకు, పాఠశాలల అభివృద్ధి కోసం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

**పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యక్రమాలు**

తెలుగుదేశం పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలకు శిక్షణ, గ్రామాల్లో బూత్‌స్థాయిలో పార్టీ స్థితిగతుల గురించి విశ్లేషణ, భవిష్యత్‌లో పార్టీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి ఆనం చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గానికి 8మంది పరిశీలకులను పార్టీ నియమించినట్లు మంత్రి చెప్పారు. బూత్‌స్థాయి నుంచే పార్టీని బలోపేతం చేసేందుకు, అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తామని చెప్పారు. ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టినట్లు చెప్పారు.ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ 2029 ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బూత్‌స్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా ఇప్పటి నుంచే దృష్టిపెట్టినట్లు చెప్పారు. క్రమశిక్షణ, నిబద్ధతకు మారుపేరు తెలుగుదేశం పార్టీ అని, కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, భవిష్యత్‌తో చేపట్టాల్సిన కార్యక్రమాలకు కూడా కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బూత్‌సాయిలో లోటుపాట్లను సరిదిద్దుకుని అందరిని సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

**ముఖ్యమంత్రి దృష్టికి జిల్లా పునర్విభజన సమస్యలు : మంత్రి ఆనం...** జిల్లాల పునర్విభజనపై అభ్యంతరాలు తెలిపేందుకు 30 రోజుల గడువును ప్రభుత్వం ప్రకటించిందని, ఈలోగా ప్రజలు, ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన అభ్యంతరాలను, సలహాలను మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి తీసుకెళ్తామని, అన్ని విషయాలను కూలంకషంగా చర్చించిన తదుపరి సీఎం చంద్రబాబునాయుడు తుది నిర్ణయం ప్రకటిస్తారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, బొల్లినేని గిరినాయుడు, కేవశ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# రాచపల్లిలో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

**కాకినాడ జిల్లా డిసెంబర్ :03( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** వ్యవసాయంలో అన్ని రకాల పంటలు పండించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని ఆత్మ పీడీ పాల్ అన్నారు.బుధవారం ప్రత్తిపాడు మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో మండలంలోని రాచపల్లి గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆత్మ పిడి పాల్,వ్యవసాయ అధికారిణి అమృత మాట్లాడుతూ సాగునీటి భద్రత,మార్కెట్లో డిమాండ్ ఆధారంగా పండించాల్సిన పంటలు,అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై మండల వ్యాప్తంగా రైతులకు వర్క్ షాపులు నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామ స్థాయిలో జీవీఏ లెక్కించడం,ప్రకృతి ఆధారిత వ్యవసాయం,రసాయన




ఎరువులు,పురుగుమందులు ఉపయోగిం చకుండా ప్రకృతి సిద్ధమైన పద్ధతులను ఉపయోగించి వ్యవసాయం చేయడం.ఈ పద్ధతిలో పంటలు, చెట్లు పశువులను సహజ జీవవైవిధ్యంతో అనుసంధా నించి,పర్యావరణ వ్యవస్థకు మేలు చేసేలా వ్యవసాయం చేసేలా పంట దిగుబడి పెరిగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సూర్యప్రభ, వ్యవసాయ సిబ్బంది ,రైతులు ు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- సాగును లాభసాటిగా చేసేందుకే రైతన్న మీకోసం
- ప్రతీ ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలి
- శ్రీకాకుళం జిల్లా ఉమ్మడి సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి భానోజీ నాయుడు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** రైతన్నల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీకాకుళం జిల్లా ఉమ్మడి సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి భానోజీ నాయుడు అన్నారు . రణస్థలం మండలం రణస్థలం పంచాయతీలో రైతన్న మీకోసం గ్రామసభ నిర్వహించారు. మండల రెవెన్యూ అధికారి కిరణ్ కుమార్ , మండల అగ్రికల్చర్ ఆఫీసర్ విజయ కుమార్ ,రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజి నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపన్యాసం చూపించి వాటి గురించి వివరించారు. అదేవిధంగా ప్రతి రైతన్నకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, మంచి ఉత్పత్తులు ఎలా పండించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భానోజీ నాయుడు మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ ,రైతన్నలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని , ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పెట్టుబడి సాయం అందించడం తో పాటు ,పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.ప్రతీ ఒక్క రైతు రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకటరమణ , సెక్రటరీ మురళీమోహన్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ పూర్ణిమ , వి ఆర్ ఓ , వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది రైతన్నలు స్థానిక పెద్దలుయువతపెద్ద ఒఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం




**తాళ్లపూడి/దుద్దుకూరు,డిసెంబర్ 3, ప్రజాజ్యోతి న్యూస్ :** దుద్దుకూరు భవిత పాఠశాలలో బుధవారం ది సర్వ్ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మల్లిపూడి రాజ్ కుమార్ మరియు తెరిస్సా ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ-2 అప్పారావు.మాట్లాడుతూ,వైకల్యం అనేది ప్రయత్నానికి,ప్రయోగానికి,విజయానికి అడ్డు కాకూడదని అన్నారు.ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు ఆకట్టుకోగా,చక్కటి ప్రదర్శన చేసిన విద్యార్థులకు ఎంఈఓ మరియు డాక్టర్ సుమంత్ చేతుల మీదుగా బహుమతులుఅందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ట్రస్ట్ సభ్యులు,బ్రహ్మానందం, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు

# క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు అవుతున్నాయి : చైతన్య రాజు




**ప్రజాజ్యోతి, పోడూరు, డిసెంబర్ 03:** ఉభయ గోదావరి జిల్లాలలో క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు అవుతున్నాయని, క్యాన్సర్ వ్యాధులను ముందుగానే గుర్తించి ప్రాణాంతక వ్యాధులను నియంత్రించి ఆరోగ్యవంతమైన సమాజం కోసమే వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని కిమ్స్, మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ ఫౌండర్, చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు ( చైతన్య రాజు ) అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు జమ్ము చెట్టు, క్షత్రియ భవనంలో బుధవారం ఎడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పందేటి భూపతిరాజు ఆర్థిక సౌజన్యంతో గ్లోబల్ విలేజ్ ఫౌండేషన్, అమలాపురం కిమ్స్ ఆసుపత్రి, మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ డా లక్ష్మీ దీప్తి మెడికల్ అంకలజిస్ట్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ అవగాహన శిబిరం నిర్వహిస్తున్నారు. శిబిరాన్ని చైతన్య విద్యాసంస్థల చైర్మన్ అమలాపురం కిమ్స్ ఆసుపత్రి, మెడ్డికినైటెడ్ ఆసుపత్రుల మరియు గైట్ గ్లోబల్ యూనివర్సిటీ అధినేత కెవివి సత్యనారాయణ రాజు ప్రారంభించారు.శిబిరంలో వైద్య బృందాలు మహిళలకు వచ్చే సర్వికల్, రొమ్ము క్యాన్సర్లు, అలాగే పురుషులకు వచ్చేనోటి క్యాన్సర్, లంగ్ క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ లను 220 మందికి ఆధునిక పరీక్షల ద్వారా స్క్రీనింగ్ చేశారు. ఈ సందర్భంగా చైతన్య రాజు మాట్లాడుతూ ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించడానికి క్యాన్సర్ ముందుగా గుర్తించటానికి ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉభయగోదావరి జిల్లాలలో క్యాన్సర్ కేసులు అధిక సంఖ్యలో నమోదవుతున్నాయని, ఇది ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. వేలాది రూపాయలు ఖరీదైన పరీక్షలను ఉచితంగా అందించడం ఆత్మసంతృప్తిని కలిగిస్తుంది అన్నారు. పేదలు ఈ పరీక్షలను చేయించుకోలేక వ్యాధి తీవ్రతతో ప్రాణాంతకంగా మారుతుందని, ముందుగా గుర్తించడంతో సకాలంలో వైద్యాన్ని పొందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచి చెట్టు బత్తుల సువర్ణ రాజు, గ్లోబల్ విలేజ్ ఫౌండేషన్ కన్వీనర్ రుద్రరాజు రమేష్ రాజు, మాజీ సర్పంచి రుద్రరాజు సుజాత, వైసిపి నాయకులు రుద్రరాజు శివాజీ రాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శ్రీ వాసవి సుప్రజ, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ బద్వేల్ పట్టణ నూతన సమితి ఎన్నిక



**బద్వేల్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయం భవన్ నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర అధ్యక్షతన నూతన సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్, బద్వేలు సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి పి.బాలు లు మాట్లాడూతు రాబోయే కాలంలో విద్యార్థులు సమస్యల పైన అలుపెరుగని పోరాటాలు చేయాలని వారు అన్నారు. అదేవిధంగా యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చెయ్యకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ )గా పెద్ద ఎత్తున్న పోరాటాలు నిర్వహించాలన్నారు. విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సన్నద్ధం కావాలని, విద్య ను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ మరియు కాషాయకరణ చేసి విద్యార్థుల మెదళ్లలో నింపుతున్న విష భావజాలానికి వ్యతిరేకంగా, సమాన విద్యా విధానం కై , అందరికీ విద్య, వైద్య, ఉపాధి హక్కులపై, యూనివర్సిటీ కేంద్రాల విద్యార్థులకు ఎస్సీ ఎస్టీ, బీసీ వసతి గృహాల సంక్షేమానికై ప్రధానంగా కడప లో ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై రాబోయే రోజుల్ల సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. బద్వేల్ పట్టణ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా వెంకటరమణ , ప్రశాంత్ ఆఫీస్ బేరర్స్ గా ప్రవీణ్ కుమార్, జగన్ కుమార్, చందు సభ్యులుగా చిన్న హనుమంతు, నాగశేషు, సుజిత్ వర్మ, తరుణ్ మరియు గోవింద్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు బత్తల.అరుణ్, బత్తల. పీటర్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దలపల్లి ప్రభాకర్ సిపిఐ బద్వేల్ ఏరియా సహాయ కార్యదర్శి ఇమ్మానియేల్, సిపిఐ నాయకులు పడిగ.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## " రైతన్నా మీకోసం " సమావేశంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ యామ గుర్రప్ప:



**శిరివెళ్ళ : డిసెంబర్ 3- ప్రజా జ్యోతి** మండలంలో రైతన్నా మీకోసం వారోత్సవాలు పూర్తయినందుకు మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో రైతులతో నిర్వహించిన సమావేశానికి వ్యవసాయ అధికారులు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు , మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా యామ గుర్రప్ప మాట్లాడుతూ%"% రబీ సీజన్‌లో లాభదాయక పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతులకు సకాలంలో సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే నాణ్యత గల ఎరువులు , విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు , వ్యవసాయ శాఖ అధికారులు , రైతులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెట్టుబడులు తగ్గించి దిగుబడి పెంచాలి : ఏడిఏ మురళీకృష్ణ



**ప్రజాజ్యోతి, పోడూరు,డిసెంబర్ 03:** లాభసాటి వ్యవసాయానికి రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని వ్యవసాయ శాఖ పాలకులు ఏడీఏ మురళీకృష్ణ రైతులకు సూచించారు. పోడూరు, జిన్నూరు గ్రామాలలో బుధవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచులు చెట్టిబత్తుల సువర్ణరాజు, జమ్మూ, బీపీ మహాలక్ష్మి అధ్యక్షతన ' రైతన్న.. మీకోసం' కార్యక్రమం నిర్వహి ంచారు. పంచ సూత్రాలు గురించి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని గ్రామ నాయకలు, రైతులు వీక్షించారు. అనంతరం రైతుల సందేహలకు కేడియం ముర ళీకృష్ణ బదులిచ్చారు. కార్యక్రమంలో పాలకొల్లు ఏం సి వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు, జిన్నూ రు సొసైటీ అధ్యక్షుడు దేవళ్ళ ప్రసాద్, పోడూరు సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి పురుషోత్తం, నీటి సంఘం అధ్యక్షులు దేవల శ్రీరామ కోటి మోహన్, కుక్కల సత్యనారాయణ, మాజీ సర్ప ంచ్ పాలవలస తులసిరావు, టిడిపి నాయకులు విశ్వనాథరాజు, టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చొప్పుల శ్రీనివాస్, జిన్నూరు మాజీ వైస్ సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటీ ఎంపీడీఓ అశ్విన్ కుమార్:



**శిరివెళ్ళ : - డిసెంబర్ 3- ప్రజా జ్యోతి న్యూస్-డిసెంబర్ 3 :** శిరివెళ్ళ మండల డిప్యూటీ ఎంపీడీఓ అశ్విన్ కుమార్ బుధవారం ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. శిరివెళ్ళమేజర్ పంచాయతీ ఈవోగా ఆళ్లగడ్డ మండల ఈ ఓ పి ఆర్ డి గా సమర్థవంతంగా అన్ని శాఖల అధికా రుల సమన్వయంతో విధులు నిర్వహిస్తున్న అశి ్వన్ కుమార్ కు డిప్యూటీ ఎంపీడీఓగా ప్రభుత్వం పదోన్నతి కల్పించిన విషయం విధితమే. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అశ్విన్ కుమార్ ను శిరివెళ్ళ మండలానికి కేటాయించినందుకు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయాల పర్యవేక్షకు లుగా డిప్యూటీ ఎంపీడీఓ గా మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించి మంచి పేరు సంపాదించుకొని ప్రజాభిమానాన్ని చూడగొనాలని అశ్విన్ కుమార్ కు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచించారు.




# అందని ద్రాక్ష అధ్యక్ష పీఠం

**మాకే వస్తుందంటూ**

**ఎవరికి వారు ధీమా**

**నువ్వా నేనా అనే విధంగా సాగుతున్న పోటీ**

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,డిసెంబర్ 3 :**మండల తెలుగుదేశం అధ్యక్ష పదవికి రెండు వర్గాలు పోటీ పడుతున్నాయి. అధ్యక్ష పదవి మాత్రం అందని ద్రాక్ష లా మారింది. ఊరించి ఊరించి ఎవరికిదక్కేనో అంటున్నారు ప్రజలు. ఇంతకంటే ముందు ఒకరి గుట్టు ఒకరు విప్పుకుంటూ అధిష్టానం ముందు చెప్పుకోసాగారు. అధికారం వచ్చిందాక కలసి ఉన్న నాయకులు అధికారం వచ్చిన తరువాత కొద్దిరోజులకే చిన్న చిన్న కారణాలను సరి చేసుకోలేక విడిపోయి,రెండు వర్గాలుగా ఏర్పడ్డారు. రెండు వర్గాలు కూడా బలమైన సామాజిక వర్గాలు కావటంతో నువ్వా నేనా అనే విధంగా సాగుతోంది. దీనికి తోడు అధిష్టానం కూడా ఆచుతూచి అడుగులు వేస్తోంది. ఐదు మండలాల అధ్యక్షుల ప్రకటనతో పాటే కుక్కునూరు కూడా రావాలి కానీ,రాకపోవటానికి ఏ రేంజ్ లో పోటీ ఉందనేది అర్థం అవుతుంది. రెండు వర్గాలు కూడా రాష్ట్ర అధ్యక్షులతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు ని కూడా కలుస్తుండటం,అలాగే ప్రముఖ ఛానల్ లలో ప్రసారమవటంతో రాష్ట్రం మొత్తం కుక్కునూరు వైపు చూసేలా హాట్ టాపిక్ గా మారిపోయింది. చిన్నపాటి ఏజెన్సీ మండలాన్ని దీర్ఘకాలిక ఎపిసోడ్ లాగా సాగదీయటంతో ముగింపు కార్డు ముందు పడటం లేదు. అయితే ఎవరికి వారు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేస్తూ అధిష్టానం దృష్టిలో కడిగిన ముత్యంలా మెరుస్తున్నారు. రెండు ముత్యాల్లో ఏ ముత్యానికి అదృష్టం వరించిద్దో వారం రోజుల్లో తేలనుంది.

# ఇప్పెంట పంచాయతీ యానాది కాలనీలో వితంతువుకు పెన్షన్ నిలిపివేత

**రాజకీయ ప్రోద్బలంతో నిలిపివేత అన్న ఆరోపణలు**

**కేసు రాజీ చేస్తేనే పెన్షన్ లేదంటే చంపేస్తామని బెదిరింపులు**

**- అక్కమ్మ ఆవేదన**

**ఉదయం నుంచి రాత్రి వరకు కలెక్టర్ కార్యాలయం వద్ద పడిగాపులు**



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి %-% డిసెంబర్ 3 :** చింతకొమ్మదిన్నె మండలంలోని ఇప్పెంట పంచాయతీ యానాది కాలనీలో నివసించే నాగ ముంతల అక్కమ్మ (50) గత మూడు రోజులుగా తన పెన్షన్ నిలిపివేతకు వ్యతిరేకంగా పోరాటం చేస్తోంది. 20 సంవత్సరాలుగా నిరంతరాయంగా ప్రభుత్వ వితంతువు పెన్షన్ పొందుతున్న అక్కమ్మకు ఈ నెల పెన్షన్ మాత్రం జమ కాలేదు. సచివాలయ సిబ్బంది "లిస్టులో నీ పేరు లేదు" అని చెప్పడంతో ఆమె తీవ్ర ఆందోళనకు గురైంది.

**కత్తితో దాడి - కేసు - దెబ్బతిన్న భద్రత**

అక్కమ్మ వివరాల ప్రకారం, నవంబర్ 2న జ్వరం కారణంగా ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా, అదే గ్రామానికి చెందిన పురుషోత్తం అనే వ్యక్తి పెన్షన్ దోచుకునే ఉద్దేశంతో ఇంట్లోకి చొరబడి, ఆమెపై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనపై నవంబర్ 3న అక్కమ్మ పోలీసులను ఆశ్రయించగా పురుషోత్తంపై కేసు నమోదు అయ్యింది.

అయినా నిందితుడు బయట తిరుగుతూ "కేసు పెట్టావుగా%"% నిన్ను చంపేస్తా" అంటూ మరణ బెదిరింపులు చేస్తున్నాడని ఆమె వాపోయింది. భయంతో గ్రామంలో ఉండలేక వాటర్ గండి వద్ద తన అన్న ఇంటి దగ్గర తలదాచుకుంటున్నానని తెలిపింది.

**"కేసు వెనక్కి తీసుకుంటేనే పెన్షన్" - కొత్త ముప్పు**

డిసెంబర్ 1న పెన్షన్ కోసం గ్రామానికి వచ్చిన అక్కమ్మకు గ్రామ పెద్దమనుషులు షాకింగ్ సమాచారం ఇచ్చారని ఆమె ఆరోపిస్తోంది. "పురుషోత్తంపై పెట్టిన కేసును వెనక్కు తీసుకుంటేనే నీకు పెన్షన్ వస్తుంది" అని పురుషోత్తం తల్లి, కొందరు పెద్దలు చెప్పారని ఆమె ఆరోపించింది.

**రాజకీయ ఒత్తిడి..?**పురుషోత్తం, అతని తల్లి గ్రామంలోని ఒక రాజకీయ నాయకుడిని ఆశ్రయించడంతో తన పెన్షన్ నిలిపివేసినట్టు అక్కమ్మ ఆరోపిస్తోంది. "నాకు రాజకీయాలు తెలియవు. భర్త చనిపోయినప్పటి నుంచి పెన్షన్‌తోనే బ్రతుకుతున్నాను. కూలి పనులు చేస్తూ జీవిస్తున్నాను. అధికారులు రాజకీయ ఒత్తిడికి లోనై నా పెన్షన్ ఆపేశారు" అంటూ ఆమె కన్నీటి పర్యంతమైంది.

**కలెక్టర్‌ను కలిసేందుకు 10 గంటల ప్రయత్నం**

బుధవారం ఉదయం నుంచి సాయంత్రం 8 గంటల వరకు కలెక్టర్ కార్యాలయం వద్ద నిలబడి కలుస్తానని ఎదురుచూసినా అవకాశం రాలేదని అక్కమ్మ తెలిపింది. "ఏదైనా జరుగుతుంది% కానీ కలెక్టర్‌ను కలసి నా బాధ చెప్పకపోతే వెళ్లను" అని ఆవేదన వ్యక్తం చేసింది.

**అధికారుల నిర్లక్ష్యం -ప్రజల ఆగ్రహం,,/**మండల అధికారులు ఈ ఘటనపై "మాకు ఎలాంటి సమాచారం లేదు" అని స్పందించడంతో స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పెన్షన్లు పంపిణీ అయిన 1%-%2 రోజుల్లో మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలి. కానీ మూడు రోజులుగా నిధులు సిబ్బంది వద్దే ఉండటం పట్ల ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ????లో నమ్మకం దెబ్బతినేలా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆగ్రహిస్తున్నారు.

"నాకు న్యాయం చేయండి" %-% అక్కమ్మ విజ్ఞప్తి

# వైసిపి సర్పంచులు, నాయకులపై వేధింపులు సిగ్గుచేటు

**శ్రీ రంగనాథరాజు**

**ఎమ్మెల్యే పితాని దురాగతాలకు మూల్యం తప్పదు**

**వేధింపులను చూస్తూ ఊరుకోమంటూ హెచ్చరిక**

**ప్రజా జ్యోతి, పోడూరు డిసెంబర్ 3 :**ఆచంట నియోజకవర్గంలో వైసిపి గ్రామ సర్పంచులను, పార్టీ నాయకులను, కార్యకర్తలను అధికారులు విచారణ పేరుతో వేధింపులకు గురి చేయడం సిగ్గుచేటని, ఈ దుశ్చర్యలను సహించేది లేదని మాజీమంత్రి చెరుకువాడ శ్రీరంగనాధరాజు హెచ్చరించారు .బుధవారం తూర్పుపాలెం వైసీపీ కార్యాలయంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆచంట నియోజవర్గంలో సర్పంచలపైన, వైసీపీ నాయకులపైన అనేక రకాలుగా విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిం చారు. ఇటువంటి అనాలోచిత ఆరోపణలతో సర్పంచలపై వేధింపులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు, గత ఆచంట సర్పంచిపై రెండు కోట్ల 50 లక్షలు అవినీతి ఆరో పణ వస్తే ఇప్పటివరకు రికవరీ లేదన్నారు. తక్షణమే ఆ సొమ్మును రికవరీ చేయించాలని డిమాండ్ చేశారు. ఆచంట నియోజకవర్గంలో వైసీపీ నాయకుల పై స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఇటువంటి దురగతాలకు పాల్పడితే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గంలోనే జరుగుతుందని తెలిపారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ నియోజకవర్గంలో ఈ నెల ఏడో తారీకు లోపుగా ప్రతి ఒక్కరూ నియోజవర్గంలోని ఇన్చార్జిలు గ్రామాలకు వెళ్లి లక్ష్మీ మేరకు సంతకాలను పూర్తి చేసి అందించాలని ఆయన తెలియజేశారు. ఈనెల 10వ తారీఖున జిల్లా పార్టీ కార్యాలయానికి అందజేయనున్నట్లు నియోజవర్గం నుంచి 60 వేల సంతకాల సేకరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు జడ్పీ ప్రతి పక్షనేత గుంటూరి పెద్దిరాజు, ఎంపిపి కర్రి వాసురెడ్డి, కర్రీ వేణుబాబు, వైసీపీ ఎస్సి జిల్లా అధ్యక్షులు చిన్నం ఏడుకొండలు,వైసీపీ నాయకులు దంపబోయిన బాబారావు, సుంకర సీతారామ్, కోట సరోజినీ వెంకటేశ్వరరావు,మట్టా రాము కుమారి, జక్కంశెట్టి చంటి, నల్లిమెల్లి బాబీ రెడ్డి.గుడాల దేవేంద్రుడు,పిల్లి నాగన్న, చిటికిన బాబీ, కొవ్వూరి చిన్నా రెడ్డి సూర్య రెడ్డి, నారాయణరెడ్డి, పోతుమూడి రామచంద్ర రావు, చింతపల్లి గురుప్రసాద్,దొంగ దుర్గాప్రసాద్, బుర్ర రవికుమార్, చిన్నారెడ్డి, బ్రహ్మేశ్వర్ రెడ్డి నాగరాజు,పడాల అబ్బిరెడ్డి,కోటే శశి మధు కోట గిరిధర్, పెచ్చెట్టి సత్యనారాయణ, పిల్లి రుద్ర ప్రసాద్, ముత్యాల నాగేశ్వరరావు, ముప్పాల వెంకటేశ్వరరావు, కుక్కల సూరిబాబు, జక్కంచెట్టి రఘునందన్, గుబ్బల వీరబ్రహ్మం, గుడాల చంటి, గొట్టుము క్కల రమేష్, పురెళ్ళ శ్రీను, గణపతి పదివేల శ్రీను పాల్గొన్నారు.



# రౌడీ షీటర్లపై కఠిన నిఘా తప్పనిసరి : జిల్లా ఎస్పీ

**బాపట్ల డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** జిల్లాలో శాంతి, భద్రతలను బలోపేతం చేయడం లక్ష్యంగా రౌడీ షీటర్లు, పాత నేరస్థులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఐపీఎస్ పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జూ మ్ సమావేశంలో ఆయన స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీ షీటర్ల సంఖ్య, వారు గతంలో చేసిన నేరాలు, ప్రస్తుత జీవన విధానం, చట్టవ్యతిరేక కదలికల అవకాశాలు వంటి అంశాలను సమీక్షించారు. చట్ట విరుద్ధ కార్యకలాపాల సంకేతాలు కనిపించిన వెంటనే వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, అవసరమైతే బైండోవర్ చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే షోకాజ్ నోటీసులు జారీ చేసి కఠిన చట్టపరమైన చర్యలతో ముందుకెళ్లాలని సూచించారు.గత పదేళ్ల నేర చరిత్రను పరిశీలించి మళ్లీ నేరాలకు పాల్పడే అవకాశమున్న వారిపై కొత్త రౌడీ షీట్లు తెరవాలని తెలిపారు. పల్లె నిద్ర, ఫీల్డ్ విజిట్లు పోలీసులకు రౌడీ మూలకాలను గుర్తించడంలో సహాయపడతాయని అన్నారు. సత్ప్రవర్తనతో జీవించాలని ఆకాంక్షించే వారికి పోలీసులు సహకారం అందిస్తారని, కానీ నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ వరకు ప్రయోగించడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. సమావేశంలో చీరాల, రేపల్లె, సీసీఎస్ డీఎస్పీలు సిఐలు మరియు జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# తేమతో పని లేకుండా రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వాలి



**పోడూరు,డిసెంబర్ 3,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**తేమతో పనిలేకుండా రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వాలని కౌలు రైతుల సంఘం జిల్లా నాయకులు కేతా గోపాలన్ డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పండితవిల్లూరులో బుధవారం కౌలురైతులను కలిసి ధాన్యం కొనుగోలు, గిట్టుబాటు ధర ఎలావుందని మాట్లాడి రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతుసార్వా వరి పంట రైతు చేతికి వచ్చే సమయంలో అక్టోబర్ నెల ఆఖరిలో తుఫాను కారణంగా పంట దిగుబడి తగ్గిపోతుందని ఆందోళన చెందుతుంటే సమయంలో డిశంబర్ మొదటి వారంలో తుపాను కారణంగా .వర్షం రావడం రైతులకు తీవ్ర ఆందోళన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వరి రకం 1318 వరి పంట 20 నుండి 25 బస్తాలు దిగుబడి వస్తుందని ఎండు తెగులు. పిట్ట పోటు. మాను పండు . తెగుళ్లు వరి పంటకు సోకాయని దీ కారణంగా దిగుబడి బాగా తగ్గిందని రైతులు వాపోయారు. వర్షం కారణంగా తేమశాతం పేరుతో 75 కేజీ బస్తా రూ.1770 రూపాయలు కొనుగోలు చేయవలసిన ధాన్యం రూ 1460 ఉబ్బడం పేరుతో ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారని వాపోయారు. సార్వా పంటకు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొందని అవేధాన వ్యక్తం చేశారు.అధ్వానమైన పరిస్థితుల్లో మా పరిస్థితి ఉందని కౌలు రైతులు బృందం ఆవేదన వ్యక్తం చేశారు . కోత మిషన్ రేటు రూ 2400 నుండి 3500 రూపాయలు పెంచడం కారణంగా మరింత అప్పులు పాలవుతారని గోపాలన్ అన్నారు.తేమశాతంతో సంబంధం లేకుండా ప్రభుత్వం గిట్టుబాటు ధరకు అనుగుణంగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. సార్వా పంట స్వర్ణ విత్తనాలు పంట పొలాలు పడిపోయిన నమోదు చేసిన ప్రభుత్వ అధికారులు ఇంతవరకు నష్టపరిహారం చెల్లించకపోవడం అన్యాయం అని అన్నారు.ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కె వెంకటేశ్వర్లు, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

# పార్టీ నాయకులను అధికారులు విచారణ. పేరుతో వేధింపులు గురి చేస్తే చూస్తూ ఊరుకోము.

## కూటమి ప్రభుత్వానికి మాజీమంత్రి చెరుకువాడ శ్రీరంగనాధరాజు హెచ్చరిక.

**పోడూరు, డిసెంబర్ 3,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్).**ఆచంట నియోజకవర్గంలో సర్పంచ్ లను,నాయకులను, కార్యకర్తలను అధికారులు విచారణ పేరుతో వేధింపులు గురిచేస్తే చూస్తూ ఊరుకోమని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాధరాజు కూటమి హెచ్చరించారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూర్పుపాలెం వైసీపీ కార్యాలయంలో బుధవారం స్థానిక ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సర్పంచ్ లపైన,వైసీపీ నాయకుల పైన అనేక రకాలుగా విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.ఇటువంటి అనాలోచిత ఆరోపణలతో సర్పంచ్ లపై వేధింపులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. గత ఆచంట సర్పంచ్ పై రెండు కోట్ల 50 లక్షలు అవినీతి ఆరోపణలు వస్తే ఇప్పటి వరకు రికవరీ లేదు.తక్షణమే ఆ అమౌంట్ ను రికవరీ చేయించాలని డిమాండ్ చేశారు. ఆచ ంట నియోజకవర్గంలో వైసీపీ నాయకుల పై స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఇటువంటి దురగతాలకు పాల్పడితే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.కూటమి ప్రభు త్వం వచ్చిన తర్వాత కేవలం పశ్చిమగోదావరిజిల్లా ఆచంట నియోజకవర్గం లోనే జరుగుతుందన్నారు.మెడికల్ కాలే జీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ నియోజకవర్గంలో ఈ నెల ఏడో తారీకు లోపుగా ప్రతి ఒక్కరూ నియోజవర్గంలో నిఇంచార్జ్ లు గ్రామాలకు వెళ్లి త్వరగా పూర్తి చేసి అందించా లని ఆయన తెలియజేశారు.ఈనెల 10వ తారీఖున జిల్లా పార్టీ కార్యాలయానికి అందజేయనున్నట్లు నియోజవర్గం నుంచి 60 వేల సంతకాల సేకరణ జరుగుతుం దని తెలిపారు. ఈకార్యక్రమానికి పార్టీ నాయకులు,జెడ్పి ప్రతి పక్ష నేతగుంటూరి పెద్దిరాజు,పెనుమంట్ర జెడ్ పిటిసికర్రి వేణుబాబు,ఎంపిపి కర్రి వాసు రెడ్డి,వైసీపీ ఎస్సి జిల్లా అధ్యక్షులు చిన్నం ఏడుకొండలు,వైసీపీ నాయకులు,దంప బోయిన బాబారావు, సుంకర సీతారామ్,కోట సరోజినీ వెం కటే శ్వరరావు, మట్టా రాము,కుమారి,కర్రి వేణుబాబు,జక్కం శెట్టి చంటి, నల్లిమెల్లి బాబీ రెడ్డి,గుడాల దేవేంద్రుడు,పిల్లి నాగన్న, చిటికిన బాబీ,కొవ్వూరి చిన్నా రెడ్డి,సూర్య రెడ్డి,నారాయణరెడ్డి, పోతుమూడి రామచంద్ర రావు, చింతపల్లి గురు ప్రసాద్,దొంగ దుర్గాప్రసాద్,బుర్ర రవికుమార్, చిన్నారెడ్డి, బ్రహ్మేశ్వర్ రెడ్డి, నాగరాజు,పడాల అబ్బురెడ్డి,కోటే శశి మధు,కోట గిరిధర్, పెచ్చెట్టి సత్యనారాయణ,పిల్లి రుద్ర ప్రసాద్,ముత్యాల నాగేశ్వర రావు,ముప్పాల వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గున్నారు.



# కూటమి ప్రభుత్వంలోనే రైతు సంక్షేమానికి పెద్ద పీఠ.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి , కరణం రామ్మోహన్ చౌదరి .



**కంబదూరు డిసెంబర్:3 (ప్రజా జ్యోతి) న్యూ స్ రిపోర్టర్ ఖాన్,:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి అన్నా రు. గురువారం కంబదూరు మండల కేంద్ర ంలోని వ్యవసాయాధికారి కార్యాలయం నం దు బుధవారం రైతన్నా మీ కోసం కార్యక్ర మం ఏవో మహేష్ ఆధ్వర్యం లో నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో పాటు మం డల అధికారులు ,నాయకులు ,రైతులు పాల్గొనగా, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం రామమోహన్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాలక్రమేణా ,సాంకేతిక పరిజ్ఞానంతో దినదినాభివృద్ధి చెందుతున్న తరుణం లో రైతు పండిస్తున్న పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ,రైతు సంక్షేమ ధ్యేయంగా అడుగులు ముందుకు వేస్తూ , వ్యవసాయానికి పెద్ద పీట వేయాలన్న సంకల్పం తో సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైత న్నా మీకోసం కార్యక్రమం హర్షించదగ్గ విషయమని అన్నారు.మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా సాగు పద్ధతులు మార్చుకోవాలని, పంట మార్పిడి పాటిం చాలని, చిరు ధాన్యాల సాగు పెంచాలని ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవ సాయం తో పాటు ప్రత్యామ్నాయంగా పట్టు పరిశ్రమ, పాడి, ఉద్యాన పంటలపై కూడా దృష్టి పెట్టాలని అన్నారు.ఇందులో దండా వెంకటేశులు,మాజీ ఎంపీపీ లక్ష్మీ నారాయణ,మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు,తలారిఎర్రిస్వామి,ఆస్పత్రి కమిటీ మాజీ చైర్మన్ సురేంద్రలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల భవిత స్కూలులో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు

## వికలాంగులు కాదు - విశ్వవిజేతలు - మునిసిపల్ కమిషనర్ రాముడు

**డిసెంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** అంగవైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదని, మానసికంగా వారెప్పుడూ దృఢంగా ఉంటారని, అన్నిఅవయవాలు సక్రమంగా ఉన్నప్పటికీ, కొంతమంది దివ్యాంగులను చిన్నచూపు చూస్తుంటారని, అటువంటివారే నిజమైన వికలాంగులని, అవకాశాలు కల్పిస్తే దివ్యాంగులు అద్భుతాలు సృష్టిస్తారని, ఇటీవల మనభారత అంధమహిళల క్రికెట్ జట్టు, ప్రపంచంలోని హేమాహేమీ జట్లను ఓడించి మన దేశానికి క్రికెట్ వరల్డ్ కప్ సాధించి, భారతదేశ ఔన్నత్యాన్ని, కీర్తి ప్రతిష్టలను పతాక స్థాయికి తీసుకువెళ్లారని, అటువంటి దివ్యా%శీ%గుల స్ఫూర్తితో సమాజం చైతన్యవంతం కావాలని, పులివెందుల మున్సిపల్ పరిధిలో దివ్యాంగుల సమస్యలు ఏమి ఉన్నా, తమ కార్యాలయానికి రానవసరం లేదని, సచివాలయాల పరిధిలోనే శీఘ్రగతిన పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని,సమగ్ర శిక్ష, సమ్మిళిత విద్యావిభాగం ఆధ్వర్యంలో, పట్టణంలోని చిన్నన్న రూముల రోడ్డులో ఉన్న భవిత స్కూలులో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కమిషనర్, విశిష్ట అతిధి ఎంఈఓ రామానాయుడు, ఇతర ప్రముఖులు దివ్యా%శీ%గుల స్ఫూర్తి ప్రదాత లూయిస్ బ్రెయిలీ చిత్రప టానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. వికలాంగుల దినోత్సవ కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. అనంతరం వివిధ రకాల ఆటల పోటీలలో విజేతలైన భవిత విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు బహుమతుల ప్రదానం చేశారు. ఈసందర్భంగా మానవతాసంస్థ సమకూ ర్చిన గృహోపకరణాలు సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, కార ్యదర్శి శేషయ్య తదితరులు దివ్యాంగులకు పంపిణీ చేశా రు. తదనంతరం పట్టణంలోని పాల్ రెడ్డి మెమోరియల్ స్కూ ల్లో పనిచేస్తున్న దివ్యాంగ ఉపాధ్యాయుడు బ్రహ్మయ్య తన కుమార్తె జన్మదిన సందర్భంగా భవిత విద్యార్థులకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖఅధికారి రామానాయుడు మాట్లాడుతూ, సమగ్రశిక్ష ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులందరికీ భవిత స్కూలు ద్వారా సహిత విద్యను అందిస్తున్నామని, వారికి ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్, స్టైపెండ్, స్కాలర్ షిప్ లాంటి ప్రభుత్వ ప్రోత్సాహకాలు, ప్రతివారం ఫిజియోథెరపీ, సహాయ ఉపకారణాలైన వీల్ చైర్లు, శ్రవణ యంత్రాలు, ట్రైసైకిల్స్ తదితర పరికరాలు త్వరితగతిన అందేందుకు కృషి చేస్తామని తెలిపారు. భవితస్కూలు విద్యార్థులకు అమూల్యమైన సేవలందిస్తున్న రిసోర్స్ టీచర్లు,కేర్ టేకర్ తదితరులను అభినందించారు. మానవతా సంస్థ చేస్తున్న సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. ఇటీవల డాక్టరేట్ పొందిన వికలాంగుల సంఘం నాయకులు రఘు నాథరెడ్డిని ప్రము ఖులు దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పులివెందుల పట్టణం ఇస్లాంపురం ఎం ఎం. కాలనీ ప్రాథమి ఎక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తల్లం సురేంద్ర నాథ్ సహకారంతో వికలాంగులకు అన్నదానం నిర్వహిం చారు ఎం ఈ రామానాయుడు, మానవతాసంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, కార్యదర్శి శేషయ్య, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, భవిత స్కూలు ప్రత్యేక విద్య రిసోర్స్ టీచర్ స్వాతి, రెండవ వార్డు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం. వెంకట రామిరెడ్డి, ఉపాధ్యాయులు తల్లం సురేంద్రనాథ్, బ్రహ్మయ్య, సి ఆర్ పి ఉమామహేశ్వరి, మానవతా సంస్థ సభ్యులు బండి హరిచంద్ర రెడ్డి, ఏవి. గోపాల్ రెడ్డి, బండి శివరామిరెడ్డి, నారాయణరెడ్డి,సీఆర్పీ ఉమామహేశ్వరి, కేర్ టేకర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.



# లింగాల మండలంలో రైతన్నా మీకోసం కార్యక్రమం




**డిసెంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పులివెందులలోనున్న ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు "రైతన్నా మీ కోసం కార్యక్రమం" సందర్భంగా లింగాల మండలంలోని 'ఇప్పట్ల రైతు సేవా కేంద్రం ని 3 డిసెంబరు తేదీన సందర్శించారు'. ఈ కార్యక్రమంలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రసన్న మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాలు విచ్చేసిన విద్యార్థులకు, రైతులకు వివరించారు. రైతు సేవా కేంద్రం యొక్క కార్యకలాపాలను విచ్చేసిన విద్యార్థులకు, రైతులకు వివరించారు. లింగాల ఇంచార్జ్ ఏపీ.సీ.ఎన్.ఎం జయనాయక్ ద్రవ జీవామృతం తయారు చేయు విధానం ప్రదర్శన చేసి విద్యార్థులకు రైతులకు వివరించారు.ఈ ద్రవ జీవామృతం శెనగ పంటల్లో పురుగు నివారణ కోసం ఉపయోగించు విధానం వివరించారు. ఈ "రైతన్నా మీ కోసం" కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, అధ్యాపకురాలు డాక్టర్ జయమ్మ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# వాల్మీకి సంఘం రాష్ట్ర యువత అధ్యక్షుడిగా మల్లికార్జున



**చిలమత్తూరు, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి) :** చిలమత్తూరు గ్రామానికి చెందిన ఎన్ మల్లికార్జునను వాల్మీకి సంఘం రాష్ట్ర యువత అధ్యక్షుడిగా నియమించినట్లు సంఘం వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, వాల్మీకి సంఘం రాష్ట్ర యువత అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన సంఘం వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు కి తనకు మద్దతు ఇచ్చిన వాల్మీకి సోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వాల్మీకి, బోయా వర్గాల అభివృద్ధి కోసం, అలాగే ఎస్టి సాధన కోసం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. వాల్మీకి కులస్తుల సామాజిక%-%ఆర్థిక పురోగతికి సమర్ధవంతంగా పని చేస్తానని అయన తెలిపారు.

# రాయితీతో రైతులకు విత్తన పంపిణీ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే




**డిసెంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** 50 శాతం రాయితీతో అందించే పశు దానాను పాడి రైతులకు అధికారులతో కలిసి పంపిణీ ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి. ప్రతి రైతుకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో దాదాపు 25 లక్షల రూపాయలు సబ్సిడీ రూపంలో దాన పంపిణీ చేశామని ఎమ్మెల్యే అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి. అధికారులు అందరూ కూడా రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి పని చేయాలన్నారు. కమలాపురం అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# ప్రతి గ్రామ పంచాయతీలో త్వరగా పనుల గుర్తింపు చేయండి- ఎంపీడీఓ సుబ్బారెడ్డి



**దువ్వూరు, డిసెంబర్ 03 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు ఎంపీడీఓ కార్యల యం ఉపాధి హామీ పథకం సిబ్బంది సమీక్ష సమావేశంలో ఎంపీడీఓ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ నందు త్వరగా పనుల గుర్తింపు చేయాలి. పరిసరాల పరిశుభ్రత కోసం ఇంటి వద్ద స్థలం ఉన్న వారికి సోక్ పిట్, కంపోస్ట్ పిట్ గుర్తింపు చేయాలనీ, ప్రతి ఉపాధి హామీ కూలికి తప్పనిసరిగా ఈ కెవైసీ పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ లక్ష్మీ నారాయణ, ఈసీ ఇందిరా ప్రియంక మరియు టెక్నీకల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# చెట్లు నరికివేతను అడ్డుకున్న రెవెన్యూ శాఖ



**తాళ్లపూడి, డిసెంబర్ 3 ,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం పోచవరం గ్రామ పరిధిలో కొండ పై ఉన్న చెట్లపై మరో వివాదం తలెత్తింది. పోచవరం లో పోరంబోకు ప్రాంతంలో చెట్లను నరుకుతున్నట్లు రెవెన్యూ శాఖకు వచ్చిన సమాచారాన్ని బట్టి ఆ శాఖ ఆరా తీయగా ఆ ప్రాంతంలో నివసించే వృద్ధ దంపతులు ఎన్నో ఏళ్లుగా ఆ పోరంబోకు స్థలంలో పశువులకు తాత్కాలికంగా పాక వేసుకుని ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ అనుమతి లేకుండా చట్టరీత్యా చెట్లను నరకడం, కలప తరలించడం నేరం కాబట్టి చెట్లను నరకడం నిలిపివేయాలని రెవెన్యూ అధికారుల హెచ్చరిక, స్థల శుభ్రత కోసం చెట్లను నరికామని ఇకపై ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చూసుకుంటామని తెలిపిన వృద్ధ దంపతులు

# 'మహిళా భద్రత' పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు.

## జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు.



**డిసెంబర్ 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో, కళాశాల ల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది బుధవారం 'మహిళా భద్రత' పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో మహిళల భద్రత, మరియు పోక్సో చట్టం యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ం బాలికలు ఎదుర్కొనే మానసిక, శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించారు. అలాగే సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, అలాగే ఆన్‌లైన్ భద్రత విషయాలపై వారికి విస్తృతమైన అవగాహన కల్పించారు. మొబైల్, సోషల్ మీడియా వేదికల ద్వారా వచ్చే ప్రమాదాలను గుర్తించటం, అనుమానాస్పద లింకులు లేదా అనుచిత సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. చిన్న వయస్సులో జరిగే బాల్యవివాహాలు వల్ల కలిగే మానసిక, శారీరక, సామాజిక నష్టాలపై ఉదాహరణలతో వివరించడం జరిగింది. పోలీస్ విభాగం తరపున మహిళలకు ఎప్పుడు, ఎక్కడ అవసరం అయినా రక్షణ అందించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తు చేశారు:

డయల్ 100/112 (అత్యవసర సహాయం)
చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ)
గృహ హింస 181
మహిళ వేధింపులు 1091
సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com